


అద్దె గర్భం.. ఆదాయ మార్గం!





వైద్యం వ్యాపారంలా మారిన ఈ రోజుల్లో.. అమ్మతనాన్ని సైతం అంగడిలో సరుకుల్లా మార్చేస్తున్నారు కొందరు ఆసుపత్రుల నిర్వాహకులు. సంతానం లేని దంపతుల ఆక్రంద నను అద్దె గర్భం పేరుతో ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నారు. ఫెర్టిలిటీ సెంటర్ల మాటున సరోగసీకి తెరలేపి అందినకాడికి దండుకుంటున్నారు. పిల్లల కోసం తాపత్రయ పడుతున్న వారి నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా తెలుస్తోండగా.. జిల్లా లోని పేద మహిళలు, ఆసరాలేని గ్రామీణ ప్రాంతాల వారిని లక్ష్యంగా చేసుకుని సరోగసీ విధానాన్ని వ్యాపారంగా మార్చారు. జిల్లాలో ఎలాంటి లైసెన్సులు లేకుండానే కొందరు గైనకాలజిస్టులు సైతం ఈ తరహా దందాకు తెరలేపారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ 'సృష్టి' ఫర్టిలిటీ సెంటర్ బాగోతం వెలుగులోకి వచ్చిననేపథ్యంలో జిల్లాలోని ముఖ్యంగా నగరంలోని పలు ఆస్పత్రుల తీరుపై చర్చ జరుగుతోంది.

- ఫెర్టిలిటీ మాటున సరోగసీ
- జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న దందా
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం
- లైసెన్స్ లేకుండానే ప్రాసెస్ చేస్తున్న కొందరు గైనకాలజిస్టులు
- పదుల సంఖ్యలో మధ్యవర్తులు
- రూ.కోట్లలో వ్యాపారం



ఖమ్మం, జూలై 29 (ఆంధ్రజ్యోతి)

తమకు సంతానం కలగడం లేదంటూ ఆసుపత్రి మెట్లెక్కారా.. ఇక అంతే సంగతులు. వారి దగ్గర అందినకాడికి దండుకునేందుకు అనేక మార్గాలను ఎంచుకుంటున్నారు కొందరు ఆసుపత్రుల నిర్వాహకులు. మహిళలు గర్భం దాల్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన వరకు మాత్రమే వైద్యం చేయాల్సిన వారు.. దంపతుల్లో ఉన్న లోపాలను గుర్తించి పాపాలకు ఒడిగడుతున్నారు. ఎలాంటి లైసెన్సులు లేకుండానే దర్జాగా ఫెర్టిలిటీ సెంటర్లలో చేయాల్సిన పనులన్నీ కొందరు ప్రసూతి డాక్టర్లు అనధికారికంగా తమ ఆసుపత్రుల్లో దందా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఐవీఎఫ్‌కు సంబంధించి రెండు రకాల లైసెన్సులు ఉండాల్సి ఉంటుంది. అందులో ఓ లైసెన్సు కు సంబంధించి కేవలం ఇంట్రా యూట్రైన్ ఇన్‌సెమినేషన్ (ఐయూఐ) మాత్రమే చేయాల్సి ఉంటుంది. మరో లైసెన్సుకు సంబంధించి ల్యాబ్‌కూడా ఉంటుంది. సదరు లైసెన్సు ఉన్నవారు శుక్రకణాలు, అండాలను నిల్వచేసుకుని మిగతా ప్రాసెస్ చేసే అవకాశం ఉంటుంది. కానీ జిల్లాలో ఉన్న పలు ఫెర్టిలిటీ సెంటర్లలో ఒక లైసెన్సు మీద మాత్రమే మిగతా కార్యక్రమాలు నడిపించేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు అసలు ఎలాంటి లైసెన్సు లేకపోయినప్పటికీ కొందరు గైనిక్‌లు 'ఐయూఐ' చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఇవేమీ కుదరనప్పుడు నేరుగా సరోగసీ విధానానికి తెరలేపి పిల్లల కోసం తాపత్రయపడే దంపతుల నుంచి పెద్ద మొత్తంలో నగదు దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలోని ఒకటి రెండు ఆసుపత్రుల్లో ఇలాంటి వ్యవహారం జోరుగా జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తుండగా.. సంబంధిత ప్రక్రియకు సంబంధించి రికార్డులు కూడా ఉండవన్న వాదనలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

● ప్రక్రియ మొత్తానికి రూ.4లక్షలు..

సరోగసీకి సంబంధించిన ఆసుపత్రుల నిర్వాహకులు నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆ ఏజెంట్ల ద్వారా జిల్లాలోని పలుగ్రామాల్లో పరిచయమున్న వ్యక్తుల ద్వారా పేదమహిళలతో బేరసారాలు మాట్లాడుకుంటున్నారు. వారిని హైదరాబాద్, ముంబై, బెంగళూరు లాంటి మహానగరాలకు తరలించి... గర్భం దాల్చిన నాటి నుంచి వారిని తమ సంరక్షణలోనే పెట్టుకుని ఆమెకయ్యే ఖర్చులు వారే భరిస్తారు. బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం మూడో కంటికి తెలియకుండా ఇంటికి పంపించేస్తున్నారు. ఈ ప్రక్రియ మొత్తానికి సుమారు రూ. 4 లక్షల వరకు మహిళలకు చెల్లిస్తుండగా.. వాటిల్లోనే గర్భం దాల్చిన తర్వాత నెలవారీ ఖర్చులను కూడా లెక్కిస్తున్నట్టు సమాచారం. అలా వారు బిడ్డను కనేవరకు అయిన ఖర్చులను లెక్కించి ఆ తర్వాత మిగిలిన నగదు ఇచ్చి పంపుతున్నారు.

(మిగతా 6వపేజీలో)



ఖమ్మంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

ఖమ్మం జిల్లా.. బీజేపీ

అడ్డా కాబోతోంది

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలంజెండా ఎగరాలి
- కమ్యూనిస్టులారా బీజేపీలోకి రండి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు
- ఖమ్మంలో నాయకులు, కార్యకర్తల సమావేశం

ఖమ్మం, జూలై 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఇప్పటి వరకు ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డగా అనుకుంటున్నారని, ఆ రోజులు పోయాయని, ఇక బీజేపీ అడ్డా కాబోతోందని, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలం జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అనంతరం తొలిసారి ఆయన మంగళవారం ఖమ్మంజిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ నాయకులు,



ర్యాలీలో కమలం జెండాతో రామచంద్రరావు

కార్యకర్తలు జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెంలో స్వాగతం పలకగా.. కూసుమంచి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఖమ్మంకాల్వొడ్డునుంచి సప్తపది ఫంక్షన్‌హాల్‌వరకు కార్యకర్తలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సప్తపది ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్న రామచంద్రరావు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు తలపాగ, నాగలి తదితర జ్ఞాపికలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లోని కమ్యూనిస్టులు నాయకులు బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేశారని, అదేస్ఫూర్తితో కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని ఆహ్వానించారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలకు చెందిన మంత్రుల బ్యాచ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పని చేయనీయడం లేదని, 19నెలల కాంగ్రెస్ పాలనలో రైతుబంధుతో పాటు ఏ పథకం సక్రమంగా అమలుకాలేదని, దానిపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఖమ్మం వేదికగా కమ్యూనిస్టు పార్టీల నాయకులు కార్యకర్తలను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నా, పశ్చిమబెంగాల్ (మిగతా 8వపేజీలో)

యూరియా వెతలు!

- ఎరువుల కోసం రైతుల బారులు
- కల్లూరు, చెన్నూరు సొసైటీల వద్ద క్యూ
- ఉదయం ఐదు గంటలకే చేరుకుంటున్న అన్నదాతలు
- పోలీసు బందోబస్తు మధ్య కూపన్ల పంపిణీ



కల్లూరు పీఏసీఎస్ ప్రాంగణంలో యూరియా కోసం క్యూలో రైతులు పడిగాపులు

కల్లూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 5 గంటలకే పంపిణీ కేంద్రాల వద్ద క్యూ కడుతున్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని కల్లూరు, చెన్నూరు ప్రాథమిక సహకార సంఘాల సంఘాల పరిధిలోని పలు గ్రామాల రైతులు యూరియా కోసం ఆయా సొసైటీల వద్దకు రైతులు భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 7గంటలకు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఈవోలు, సిబ్బంది కూపన్లు పంపిణీ చేసే సమయంలో రైతుల మధ్య తోపులాట జరగటంతో సమాచారం అందుకున్న సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తలింగయ్య, ఎస్ఐ డి.హరిత తమ సిబ్బంది కేంద్రాల వద్దకు చేరుకుని రైతుల తోపులాటను నివారించారు. అదే సమయంలో బారులు తీరిన రైతులకు పోలీసుల పహారా మధ్య కూపన్లు పంపిణీ చేశారు. కల్లూరు, చెన్నూరు పీఏసీఎస్‌లకు సగటున



పోలీసు పహారాలో రైతులకు కూపన్లను పంపిణీ చేస్తున్న సిబ్బంది

20టన్నుల వరకు యూరియా బస్తాలు రాగా గంటల వ్యవధిలోనే వాటిని పంపిణీ చేశారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరిసాగులో కల్లూరు మండలం అగ్రస్థానంలో ఉంది. ఈ మండలంలో 34 వేల ఎకరాల్లో వరి సాగవుతుండగా.. ప్రారంభ దశలో అధిక మొత్తంలో యూరియా అవసరం కావడంతో రైతులు ఒక్కసారిగా యూరియా కోసం ఎగబడుతున్నారు. ఈ క్రమంలో డిమాండు తగినట్లుగా కల్లూరు మండలానికి యూరియాను సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తమ అవసరాలకు తగినట్లుగా అందిస్తే ఈ సమస్య ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

యూరియా కొరత లేదు
ఎం.రూప, ఏవో

ఈ వానాకాలం సీజన్‌లో వ్యవసాయ సాగులో అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంది. కల్లూరు మండలంలో పంటల సాగును దృష్టిలో ఉంచుకొని డిమాండు తగినట్టుగా యూరియా తెప్పి స్తున్నాం. రైతులు అపోహతో యూరియా కొరత ఉందని భావించి గందరగోళానికి గురికావొద్దు. వానాకాలం సీజన్‌లో కల్లూరు మండలానికి 5,400 మెట్రిక్ టన్నులు డిమాండు కాగా ఆ ప్రకారం పంటలకు అవసరాలకు అనుగుణంగా ఇస్తున్నాం. జూలై, ఆగస్టు నెలలకు కలిపి 1215మె.టన్నుల అవసరం కాగా ఇప్పటికే 725 మె.టన్నులను అందించాం.

పాలేరు జలవిద్యుత్ కేంద్రంలో..

ఉత్పత్తి ప్రారంభం



జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తున్న అధికారులు

కూసుమంచి, జూలై 29(ఆంధ్రజ్యోతి): పాలేరు జలవిద్యుత్‌కేంద్రం లో అధికారులు విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ప్రాజెక్టు డీఈ నర్సింగరావు మంగళవారం స్విచ్ఛాన్ చేసి విద్యుదుత్పత్తి ప్రారంభించారు. ప్రాజెక్టులో రెండు యూనిట్లు ఉండగా ప్రస్తుతం ఒక యూనిట్ ద్వారా 0.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతోంది. గతేడాది పాలేరు వరదలకు ప్రాజెక్టు నీటమునిగింది. దీంతో ప్రభుత్వం సుమారు రూ.2కోట్లు వెచ్చిం చి మరమ్మతులు పూర్తిచేశారు. ఈమేరకు ఒకయూనిట్ ద్వారా విద్యుదుత్పత్తి జరుగుతుండగా, ఎడమకాల్వకు నీటివిడుదల 2,500 క్యూసెక్కులకు పెంచినపక్షంలో మరోయూనిట్ ద్వారా విద్యుదుత్పత్తి సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఈ నాగిరెడ్డి రవి, ఏడీఈ అఖిల్, ఏఈ లైసిన్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ ఈవో రమాదేవికి

ఉద్యోగోన్నతి

భద్రాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి రామాలయ ఈవో ఎల్.రమాదేవికి ఉద్యోగోన్నతి దక్కింది. డిప్యూటీ కలెక్టర్ నుంచి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టరుగా ఆమె ఉద్యోగోన్నతి పొందారు. 2023 ఫిబ్రవరి 16న భద్రాద్రి దేవస్థానం ఈవోగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు చేపట్టిన ఆమె అనంతరం రెగ్యులర్ ఈవోగా నియమితులయ్యారు. తాజాగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులందాయి.



ఆలయ స్టోర్స్‌ను పరిశీలిస్తున్న బృందం

'ఐఎస్‌వో' దిశగా భద్రాద్రి దేవస్థానం

క్షేత్రస్థాయిలో సందర్శన, సూచనలు చేసిన నిపుణుల బృందం

భద్రాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం మరో అరుదైన గుర్తింపు దిశగా అడుగులు వేస్తోంది. రామాలయానికి ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) గుర్తింపు ఉంది. అలాగే ఇటీవల దేవస్థానం స్వామి వారి చిత్రాలకు కాపీరైట్ సాధించింది. ఈ క్రమంలోనే తాజాగా ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్‌వో) గుర్తింపు కోసం కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో మంగళవారం శివయ్య నేతృత్వంలో హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ బృందం ఆలయంలోని స్వామి వారి ప్రసాదాలు తయారు చేసే వంటశాల (పోటు), అన్నదాన సత్రాన్ని, సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించారు. అలాగే ఆలయ ప్రాంగణంతో పాటు వివిధ ప్రాంతాల్లో పారిశుద్య చర్యల తీరును పరిశీలించారు. ఈ క్రమంలో దేవస్థానం అధికారులకు పలు సూచనలు చేశారు. వాటిని పూర్తిచేసిన తర్వాత తమకు సమాచారమివ్వాలని సూచించినట్లు తెలిసింది. అలాగే భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీరామకృష్ణరావు, ఈఈ రవీంద్రనాథ్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా నుంచి వివరాలు సేకరించారు.



ఓ మురుగు కాలువలో ఆయిల్ బాల్స్‌ను వదులుతున్న ఆరోగ్య సిబ్బంది



జ్వరం.. జ్వరం..

- జిల్లాను వణికిస్తున్న డెంగీ
- 23కేసుల నమోదు
- తల్లాడలో ఇటీవల ఒకరి మృత్యువాత
- వేగంగా విస్తరిస్తున్న ఫీవర్స్
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న బాధితుల సంఖ్య

6

వానాకాలం.. జ్వరాలు ప్రబలే కాలం. నాలుగేళ్ల క్రితం జిల్లాను వణికించిన సీజనల్ వ్యాధులు ఈ ఏడాది మళ్లీ చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. పల్లెలు, పట్టణాలు.. తేడా లేకుండా విష జ్వరాలు ప్రబలుతున్నాయి. పరిసరాల అపరిశుభ్రత కారణంగా డెంగీ కేసులు నమోదవుతున్నాయి. వర్షాలతో సీజనల్ వ్యాధులు సంక్రమించే ఆస్కారం ఉండగా.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఇతర శాఖలతో సమన్వయం చేస్తున్నా డెంగీ కేసులు నమోదవుతుండడం ఆందోళనకు గురి చేస్తోంది.

- ఖమ్మం కలెక్టరేట్, ఆంధ్రజ్యోతి

సాగర్ ఆయకట్టులో

సాగు సందడి

ఎన్నెస్పీ నీటి విడుదలతో రైతుల్లో జోష్

7



తీరిన విద్యార్థుల కల

- కొండతోగులో పాఠశాల ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


అంగన్‌వాడీ కేంద్రాన్ని తోరణాలతో అలంకరించిన దృశ్యం

అశ్వారావుపేట రూరల్, (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు కొండతోగు పాఠశాల సమస్య తీరింది. అక్షరాలు నేర్చేందుకు ఆరు కిలో మీటర్లు నడవాల్సిందే అనే కథనం ఈ నెల 24న ఆంధ్రజ్యోతిలో వెలువడింది. ఈ కథనానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పందించి ఆ గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో కొండతోగు గ్రామంలో పాఠశాల ఏర్పాటు జరిగింది. ఈ పాఠశాలను ఎమ్మెల్యే జారె, ఐటీడీఏ పీవో రాహుల్ బుధవారం ప్రారంభించనున్నారు. అశ్వారావుపేట మండలంలోని కొండతోగు గ్రామంలో 20 మంది విద్యార్థులు అక్షరాలు నేర్చుకునేందుకు నిత్యం ఆరు కిలో మీటర్ల నడిచి పండువారిగూడెంలోని పాఠశాలకు వస్తున్నారు. ఈ సమయంలో వాగులు వంకలు దాటుతూ చిన్నారులు పడే కష్టాలు వర్ణనాతీతం. చిన్నారుల ఇబ్బందులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదనను ఆంధ్రజ్యోతి వెలుగులోకి తేవడంతో కొండతోగు పాఠశాల సమస్య తీరింది. కాగా పాఠశాలకు అవసరమైన సామగ్రిని ఐటీడీఏ అధికారులు సమకూర్చారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పాఠశాల ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని నియమించారు. కాగా దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్ గ్రామంలోని తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలను పాఠశాలకు పంపాలని కోరారు.

చదివేదెలా?


భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల

- శిథిలావస్థకు చేరిన తరగతి గదులు
- కురుస్తున్న సైన్స్ ల్యాబ్‌లు
- సమస్యలతో కునారిల్లుతున్న భద్రాచలం ప్రభుత్వ కళాశాల

భద్రాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): శిథిలావస్థకు చేరిన తరగతి గదులు....వర్షాల్లోస్తే కురుస్తున్న పురాతన సైన్స్ ల్యాబ్‌లు....12 దశాబ్దాల నాటి ప్రిన్సిపాల్, సిబ్బంది గది.....ఆఫీసు అసిస్టెంట్స్ షిప్‌కు కంప్యూటర్లు సైతం కరువే.....డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు సరిపోని గదులు....ఈ సమస్యలు ఎక్కడో కాదు ఏజెన్సీ డివిజన్ కేంద్రమైన భద్రచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనివి. 56 ఏళ్ల క్రితం ఈ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయగా నాటి నుంచి నేటి వరకు పాత భవనాల్లోనే తరగతి గదులు సాగుతున్నాయి. పదేళ్ల క్రితం 12 తరగతి గదులు కొత్తగా నిర్మించినా విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేని దుస్థితి ఇక్కడ నెలకొంది. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీలతో పాటు ఒకేషనల్ కోర్సులు ఆఫీసు అసిస్టెంట్ షిప్, ఆటో మొబైల్ ఇంజనీరింగు టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సుల్లో మొత్తం 600 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. ఈ కళాశాలకు మొత్తం 28 తరగతి గదులు అవసరం ఉండగా కేవలం 12 తరగతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం నీట్, జేఈఈ, ఎప్‌సెట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు డిజిటల్ తరగతుల ద్వారా బోధించే ప్రక్రియకు శ్రీకారం చుట్టగా కేవలం ఒక గ్రూపు విద్యార్థులకు ఒకసారి చెప్పేందుకే వెసులుబాటు ఉంది. మిగిలిన వారికి చెప్పాలంటే మరోసారి డిజిటల్ తరగతులు తీసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతోందని తెలుస్తోంది. కళాశాలలో సమావేశ మందిరం అందుబాటులో లేకపోవడంతో అత్యవసర సమయాల్లో సమావేశాలు నిర్వహించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

నూతన భవనాలు నిర్మించాలి...

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో ఇప్పటికే అందులో తరగతులు నిర్వహించడం అధికారులు నిలిపివేశారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన తరగతి గది భవనాల పెచ్చులు ఊడిపోతుండటం, కురుస్తుండటంతో ముందస్తు జాగ్రత్తగా అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. కాగా సైన్స్ విద్యార్థులకు నిర్వహించే ల్యాబ్‌ల భవనాలు 1956లో నిర్మించగా అవి సైతం వర్షం వస్తే కురుస్తూ శిథిలావస్థ స్థాయికి చేరుతున్నాయి. అయినప్పటికీ ప్రాక్టికల్స్ అక్కడ చేపట్టాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఇదిలా ఉండగా ఒకేషనల్ కోర్సు చదివే విద్యార్థులకు రెడ్‌క్రాస్ భవనంపై గదుల్లో తరగతులు నిర్వహించగా వాటి పెచ్చులు సైతం ఊడిపోవడం అక్కడ తరగతులు నిర్వహించలేని దుస్థితి ఉంది.


శిథిలావస్థకు చేరిన తరగతి గదులు

అందని కంప్యూటర్ విద్య

భద్రాచలంలో ఒకేషనల్ కోర్సు చదివే విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్ ఎంతో అవసరమని తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయిలో కంప్యూటర్ల్యాబ్ లేకపోవడంతో విద్యార్థులకు బోధనపై ఆ ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో 20 కంప్యూటర్లతో కూడిన ల్యాబ్ విద్యార్థులకు ఎంతో అవసరమని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అదేవిధంగా భౌతిక, రసాయన, జంతు, జీవశాస్త్రల ల్యాబ్‌లను సైతం అధునాతనంగా నిర్మించి అందులో కొత్త పరికరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా 12 దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది గది సైతం శిథిలావస్థకు చేరడంతో కొన్నేళ్ల క్రితం పెంకులు తొలగించి రేకుల షెడ్‌ను ఏర్పాటు చేశారు. వీటిని పూర్తిగా తొలగించి నూతన భవన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా ఈ కళాశాలలో చదివే విద్యార్థులు 90 శాతంపైగా నిరుపేదలే కావడంతో వారికి నోట్ పుస్తకాలను సైతం అందించాల్సిన అవసరం ఉంది. గతంలో ఓ సంస్థ తరపున నోట్ పుస్తకాలు అందించగా ఇటీవల పుస్తకాల పంపిణీ చేపట్టకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని తాగేందుకు ఆర్వో ప్లాంటు సైతం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే మరుగుదొడ్లను సైతం ఆధునిక పద్ధతిలో నిర్మించాల్సి ఉంది.

పెరుగుతూ.. తగ్గుతూ

భద్రాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం వద్ద గోదావరి గత కొన్ని రోజులుగా పెరుగుతూ నిలకడగా ఉంటూ తగ్గుతూ దోబూచులాడుతోంది. సోమవారం రాత్రి 9 గంటలకు 36.5 అడుగులున్న గోదావరి నీటిమట్టం 10గంటల పాటు నిలకడగా ఉంది. అనంతరం మంగళవారం ఉదయం 8 గంటలకు 36.4 అడుగులకు తగ్గగా మధ్యాహ్నం 12గంటలకు 35.8 అడుగులకు తగ్గింది. కాగా రాత్రి 7గంటలకు 35 అడుగులకు తగ్గింది. ఇదిలా ఉండగా గోదావరి స్నానఘట్టాల కింది భాగం ఇంకా నీట మునిగే ఉన్నాయి.



లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సుదర్శన హోమం

భద్రాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో సుదర్శన హోమాన్ని ఆలయ వైదిక సిబ్బంది నిర్వహించారు. భద్రాద్రి రామాలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి వారికి పంచామృతాభిషేకాన్ని నిర్వహించారు. అలాగే రామయ్యకు నిత్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు అమరవాది శ్రీనివాస రామానుజం, అమరవాది గోపాలాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మధుసూదనాచార్యులు, అర్చకులు సౌమిత్రి శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

తెల్లం వెంకట్రావు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్


మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

పాల్వంచ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీ, బంజారా, సుగాలీల పట్ల తెల్లం వెంకట్రావు అనుసరిస్తున్న విధానం సరైంది కాదన్నారు. లంబాడీల ఓట్లతో గెలిచిన వెంకట్రావు లం బాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడం దారుణమన్నారు. అన్ని కులాలను సమానంగా చూడాల్సిన ఎమ్మెల్యే కోర్టును ఆశ్రయించడం అతని సొంత నిర్ణయమా లేక పార్టీ నిర్ణయమా అనే విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. లంబాడీలకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన తెల్లం తన పదవికి రాజీనామా చేసి గెలుపొందాలని సవాల్ విసిరారు. సమావేశంలో శివ నాయక్, కృష్ణా నాయక్, జర్పుల పరమేష్ నాయక్, గణేష్, హుస్సేన్ నాయక్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

జ్వరం.. జ్వరం

- ఖమ్మం జిల్లాను వణికిస్తున్న డెంగీ
- 23కేసుల నమోదు
- తల్లాడలో ఇటీవల ఒకరి మృత్యువాత
- గ్రామాల్లోనూ విస్తరిస్తున్న వైరల్ ఫీవర్స్
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న జ్వర బాధితుల సంఖ్య


జ్వర సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఖమ్మం కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జ్వరాలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. గత నాలుగేళ్ల క్రితం జిల్లాను వణికించిన సీజనల్ వ్యాధులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. పల్లెలు, పట్టణాలు.. అన్న తేడా లేకుండా దోమలు దండయాత్ర చేస్తుండడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. మానవ తప్పిదాలతో ఇది మరింత విజృంభించే ప్రమాదం కనిపిస్తోంది. మారుమూల ప్రాంతాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లోనూ పరిసరాల అపరిశుభ్రత, పారిశుధ్యం లోపించిన కారణంగా జిల్లా వ్యాప్తంగా డెంగీ కేసులు నమోదవుతున్నాయి. వర్షాలతో సీజనల్ వ్యాధులు సంక్రమించే ఆస్కారం ఉండగా.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఇతర శాఖలతో సమన్వయం చేస్తున్నప్పటికీ డెంగీ కేసులు నమోదవుతుండడం సర్వత్రా ఆందోళనకు గురి చేస్తోంది. తల్లాడలో ఇటీవలే ఓ మహిళ డెంగీతో మృత్యువాత పడగా.. అదే ఇంట్లో మరో ఇద్దరు డెంగీ బాధితులు ఉండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అలాగే తిరుమలాయపాలెం మండలంలో రెండు కేసులు, బోనకల్‌లో ఒకటి, కారేపల్లిలో, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, మంచుకొండ, ఖమ్మం నగరంలోనూ రెండు డెంగీ కేసులు నమోదయ్యాయి.

వారం రోజులుగా కురిసిన వర్షాలకు పారిశుధ్యం లోపించి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. జిల్లాలో ప్రైవేటు ఆస్పత్రుల్లో డెంగ్యూ జ్వరాలతో ప్రజలు చేరుతున్నారు. తాజాగా జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 23కేసులు నమోదయ్యాయి. జిల్లాలో పలు ప్రాంతాల్లో డెంగీ కేసులు నమోదవుతుండడంతో అప్రమత్తం అవుతున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు తల్లాడలో మూడు కేసులు నమోదవ్వగా.. ఓ మహిళ మృతి చెందింది. ఆ ఇంట్లోనే మరో ఇద్దరు డెంగీ బారిన పడ్డారు. తిరుమలాయపాలెం మండలంలో రెండు కేసులు, బోనకల్‌లో ఒకటి, కారేపల్లిలో , నేలకొండపల్లి, ఎర్రుపాలెం, మంచుకొండ, ఖమ్మం నగరంలోనూ రెండు కేసులు డెంగీ కేసులు నమోదయ్యాయి. మొత్తం 23 కేసులు ఇప్పటి వరకు నమోదయ్యాయి.

వరదలతో లోపించిన పారిశుధ్యం

గత నాలుగేళ్ల క్రితం జిల్లాలోని బోనకల్, చింతకాని మండలంలోని నాగులవంచ, నేరడ, కల్లూరు ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు అధికంగా నమోదై ప్రాణనష్టం కూడా సంభవించింది. అప్పట్లో అక్కడి పరిసరాల అపరిశుభ్రత.. దోమల వ్యాప్తికి కారణం కావడంతో ప్రజలు జ్వరాల బారిన పడ్డారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో వర్షాలు జూలై మూడో వారం నుంచి అధికంగా వర్షాలు పడ్డాయి. దీంతో పల్లెల్లోని కొన్ని కాలనీల్లో పారిశుధ్య లోపం కనిపిస్తోంది. నిధుల లేమితో గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. దీంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై డ్రై డే కార్యక్రమాల నిర్వహణలోనూ చిత్తశుద్ధి లోపిస్తోంది. ఏదో మొక్కుబడిగా చేస్తున్నారు తప్పా.. సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా గ్రామాల్లో కాలనీల్లో వినియోగించిన కొబ్బరి బోండాలు, డ్రెయిన్లలో మురుగు నీరు నిల్వ ఉండడం వంటి కారణాలతో దోమల వ్యాప్తి పెరుగుతున్నట్లు సమాచారం. పట్టణాల్లో ఖాళీ ప్రదేశాల్లో, చెత్త సేకరణలో తీవ్ర జాప్యం అవుతుండడంతో దోమల వ్యాప్తి పెరుగుతోంది. ఫలితంగా ప్రజలు దోమకాటుకు గురై డెంగీ జ్వరాల బారిన పడుతున్నట్లు సమాచారం. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు పలు ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ జ్వర పీడితులు బారు లు తీరుతున్నారు. చికిత్స నిమిత్తం వచ్చే వారి లో ఎక్కువగా డెంగీ బారిన పడిన వారు అధికంగానే ఉంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తం!

జిల్లాలో డెంగ్యూ పట్ల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజలు వైద్య ఆరోగ్యశాఖను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. మొత్తం 10 మంది జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జ్వరపీడితుల సర్వేను నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి జ్వర సర్వేతో పాటు అనుమానితుల రక్త నమూనాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైతే జ్వరాలు, డెంగీ బారిన పడతారో తక్షణమే ఆ ప్రాంతంలో రక్త నమూనాల సేకరణ, ఫాగింగ్, స్ప్రే చేయాలని ఆదేశించారు. దీంతో పాటు ముందస్తుగా పంచాయతీలు, పట్టణాల్లో ఫాగింగ్, నీటి నిల్వ లేకుండా చేయాలని ఆదేశాలు ఇచ్చారు. డెంగీకి కారణమయ్యే దోమ 100 మీటర్ల కంటే ఎక్కువగా ఎగుర లేదని, ప్రతీ 50ఇళ్లకు ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టి ఎక్కడా నీటి నిల్వకుండా డ్రై డేను నిర్వహించాలని సూచించారు. అలాగే గతంలో అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను, గ్రామాలను గుర్తించి అక్కడ కూడా ప్రత్యేక దృష్టి సారించాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో పాత ఇనుము దుకాణాలు, టైర్లు, పంక్చర్లు వేసే దుకాణాలు, కొబ్బరి బోండాలు, చెత్తా చెదారం నిల్వ ఉండకుండా డ్రైడే కార్యక్రమంలో శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రతీ వారంలో రెండు రోజుల పాటు జిల్లాలో డ్రై డే కార్యక్రమాలను నిర్వహించాలని.. అదే సమయంలో వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు బాధ్యతలు అప్పగించారు.

జ్వర సర్వేలో ఇప్పటి వరకు సేకరించిన రక్తనమూనాలు

మొత్తం సేకరించిన శాంపిళ్లు	: 3,937
పాజిటివ్ కేసులు	: 23
నమోదైన పీహెచ్‌సీలు	: 11
డెంగీ కేసులు నమోదైన గ్రామాలు	: 16

జ్వరాలపై అధికారుల ఆరా..!

ఖమ్మం కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) :ఖమ్మం జిల్లాలో జ్వరాల పరిస్థితిపై రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి ఆయూష్ డైరెక్టర్ డాక్టర్ పెరుగు శ్రీనివాస్ పరిశీలించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆయన మంగళవారం సందర్శించారు. తొలుత క్యాజువాలిటీ, ఓపీ రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. జనరల్ మెడిసిన్ విభాగానికి వచ్చిన ఆయన జ్వరపీడితులు ఎంత మంది వస్తున్నారు.. రోజుకు ఎన్ని కేసులు నమోదవుతున్నాయని డాక్టర్ రాంప్రసాద్‌ను అడిగితెలుసుకున్నారు. ఆ తర్వాత రిజిస్టర్లలో జ్వరపీడితుల నమోదు, తదితర విషయాలను పరిశీలించారు. రక్తనమూనాలు తీస్తున్న తీరు, ఫలితాల వివరాలను అడిగితెలుసుకున్నారు. రక్తనమూనాల్లో జ్వరాలు, డెంగీ కేసులపై ఆరా తీశారు. అనంతరం ఆయన వైద్యాధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నరేందర్, ఆర్ఎంవో డాక్టర్ బి రాంబాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి కిరణ్‌కుమార్, డాక్టర్ రాంప్రసాద్ తదితరులున్నారు.


జ్వరాల వివరాలను తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్

రాష్ట్ర అభివృద్ధికి రుషిలా కృషి చేసిన కేసీఆర్

- జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

చింతకాని, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగాలతో సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ రుషిలా కృషి చేశాడని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశాక స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలన్నారు.

అవసరమైతే రాజకీయ భిక్ష పెట్టిన టీడీపీలో మళ్లీ చేరతామని, కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అన్నారు. కార్యక్రమంలో ముదిగొండ, బోనకల్ మండలాల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, చేబ్రోలు మల్లికార్జున్, బొడ్డు వెంకటరామారావు, పోట్ల ప్రసాద్, గడ్డం వెంకట్, జెర్రిపోతుల రవీంద్ర, పచ్చ సీతారామయ్య, గడ్డం శ్రీను, తోట ధర్మ, బంధం నాగేశ్వరరావు తదితరులున్నారు.


మాట్లాడుతున్న కమల్‌రాజు

అద్దె గర్భం.. ఆదాయ మార్గం!

(5వ పేజీ తరువాయి)

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే ఈ దందాలో మధ్యవర్తులు అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రులు నిర్వాహకులు బిడ్డల తల్లిదండ్రుల నుంచి రూ.10లక్షల నుంచి రూ.20లక్షల వరకు వసూలు చేస్తుండగా.. గర్భం దాల్చిన మహిళలకు మాత్రం ఖర్చులు పోను రూ.2.50 లక్షలు మాత్రమే అప్పజెబుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కొందరు ఆర్ఎంపీలు, గతంలో గర్భందాల్చేందుకు వెళ్లొచ్చిన మహిళలు మధ్యవర్తులుగా వ్యవహరిస్తుండగా.. వారు రెండువైపులా కమీషన్ తీసుకుని రూ.లక్షల్లో ఆదాయం గడిస్తున్నట్టు తెలుస్తోంది.

జిల్లా నుంచి పలువురు మహిళలు..

జిల్లా కేంద్రంలోని కొన్ని ఆసుపత్రుల్లో సరోగసీ విధానంలో వ్యవహారం కొనసాగిస్తుండగా... అది ఎక్కువశాతం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ముదిగొండ మండలానికి చెందిన ఇద్దరు మహిళలు వెళ్లొచ్చినట్టు, ఆ తర్వాత ఖమ్మం నగరంలోని సరితాక్లినిక్, గట్టయ్య సెంటర్ ప్రాంతాల్లో ఇళ్లల్లో పనిచేసుకునే ఇద్దరు మహిళలు కూడా వెళ్లి బిడ్డలకు జన్మనిచ్చినట్టు సమాచారం. కాగా ఆ ఇద్దరు మహిళల్లో ఓ మహిళ మళ్లీ సరోగసీ నిమిత్తం వెళ్లినట్టు ప్రచారంలో ఉంది. కాగా నగరానికి చెందిన ఆ ఇద్దరు మహిళలు సరోగసీకి వెళ్లేందుకు గతంలో వైఎస్ఆర్ నగర్‌లో ఉన్న ఓ ఆర్ఎంపీ సహకరించారని, వారు వెళ్లొచ్చిన తర్వాత ఇద్దరు మహిళలు ఒక్కొక్కరు రూ.లక్ష ఇవ్వాలని సదరు ఆర్ఎంపీ డిమాండ్ చేయడంతో అది కాస్త బయటకు పొక్కింది. కమీషన్ ఇవ్వని పక్షంలో దందాను బయట పెడతానని బెదిరించినట్టు వినికిడి. ఆ సమయంలో సదరు మహిళలు తమకు సరోగసీ చేసిన మహిళా డాక్టర్‌కు ఫోన్ చేయగా.. తనపేరు బయటకు వస్తే బాగోదంటూ హెచ్చరించడంతో వివాదం సద్దుమణిగిందని తెలిసింది. ఇక జిల్లా కేంద్రంలోని కొన్ని ఆసుపత్రుల్లో అండాలు, శుక్రకణాల కొనుగోళ్ల వ్యవహారం పరిపాటిగానే సాగుతున్నట్టుగా తెలుస్తోంది.

నిబంధనలకు విరుద్ధంగానే..

సరోగసీ విధానం ద్వారా బిడ్డను పొందాలంటే జిల్లా మెడికల్ బోర్డు నుంచి ఉద్దేశించిన జంటలో ఒకరు లేదా ఇద్దరు సభ్యుల వంధ్యత్వానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, మెజిస్ట్రేట్ కోర్టు ఆమోదించిన సరోగేట్ పిల్లల తల్లిదండ్రుల కస్టడీ ఆర్డరు కచ్చితంగా ఉండాల్సిందే. అంతేకాదు అద్దె గర్భం ఇచ్చే మహిళ దంపతుల్లో ఎవరో ఒకరికి దగ్గరి బంధువై ఉండాల్సి ఉంటుంది. ఒకసారి మాత్రమే గర్భం ఇచ్చేందుకు అనుమతి ఉంటుంది. అంతేకాదు అద్దెగర్భం ఇచ్చిన మహిళకు ప్రసవానంతరం సమస్యలకు కవర్ చేసేలా 16 నెలల కాలానికి బీమా కవరేజీ కూడా చేయించాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో సరోగసీ నిర్వహిస్తున్న ఆసుపత్రుల వారు కానీ, ఇక్కడి నుంచి మహిళలను తీసుకెళ్తున్న వారు కానీ అలాంటి నిబంధనలేమీ పాటించడం లేదన్న ఆరోపణలున్నాయి. అద్దె గర్భం ఇచ్చే మహిళలకు నిబంధనలు వివరించకుండానే సరోగసీ చేయించేస్తున్నారు. కేవలం ఇక్కడి నుంచి తీసుకెళ్లడం, ప్రసవం కాగానే వెంటనే నగదు సెటిల్ చేసి పంపించేయడం జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఒకే మహిళను రెండుమూడుసార్లు కూడా అద్దెగర్భం కోసం తీసుకెళ్లడం కొసమెరుపు. కాగా ఇలాంటి అంశాలపై అధికారులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

సరోగసీ నిబంధనలు ఇలా..

- పెళ్లయి అయిదేళ్లు దాటిన జంటలకే అద్దెగర్భానికి అవకాశం ఉంది.
- భార్యవయస్సు 23నుంచి50, భర్త వయస్సు 26 నుంచి55 మధ్యలో ఉన్న వారే అర్హులు.
- దంపతుల్లో ఎవరో ఒకరికి పిల్లలు కనేందుకు అవసరమైన సామర్థ్యం లేదు, తక్కువగా ఉంది అన్న సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాల్సిందే.
- సంతానం లేని దంపతులకు మాత్రమే అద్దె గర్భం ద్వారా తల్లిదండ్రులయ్యేందుకు అవకాశం.
- అద్దెగర్భం ద్వారా పుట్టిన పిల్లలకు ఆస్తిపై సంపూర్ణ హక్కు కలిగేలా నిర్ణయం.
- గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ కచ్చితంగా వివాహిత అయి ఉండాలి. అంతకుముందే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చి ఉండాలి.
- దంపతుల్లో ఎవరో ఒకరికి దగ్గరి బంధువై ఉండాలి.
- అద్దెకు గర్భం ఇచ్చే మహిళకు ఒకసారి మాత్రమే అనుమతి ఉంటుంది.
- అద్దెగర్భం ద్వారా పుట్టిన పిల్లలు అంగవైకల్యంతో జన్మించినా వారికి భద్రత కల్పించేలా మార్పులు చేసింది.
- పెళ్లి కానివారు, ఒంటరి తల్లిదండ్రులు, సహజీవనం చేసేవారు, స్వలింగసంపర్కులు అద్దెగర్భం ద్వారా బిడ్డను పొందడంపై నిషేధం విధించింది.
- విదేశీయులు, ఎన్నారైలు, పీఐవోలూ ఇకపై భారత్ లో అద్దెగర్భం ద్వారా పిల్లలను పొందే అవకాశం లేదని ఆమోదం. వారు కూడా దత్తత తీసుకోవాల్సిందే.
- చట్టాన్ని అతిక్రమించిన వారికి 10 ఏళ్ల జైలుశిక్షతోపాటు, రూ.10లక్షలు జరిమానా విధిస్తారు.

వైద్య ప్రమాణాల్లో ఖమ్మం జిల్లాను అగ్రపథాన నిలపాలి

- ఆస్పత్రిలో పని చేసే ప్రతీ సిబ్బందికి బయోమెట్రిక్ విధానం
- జిల్లాలో మరో డెంగ్యూ మరణం జరగకుండా జాగ్రత్త పడాలి
- వైద్యశాఖ అధికారులతో సమీక్షలో కలెక్టర్ అనుదీప్



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : 'జిల్లాలో మరో డెంగీ మరణం జరగకుండా జాగ్రత్త పడాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి వైద్యశాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులకు గైర్హాజరయితే సహించేది లేదన్నారు. వైద్య ప్రమాణాల్లో జిల్లాను అగ్రపథాన నిలపాలని సూచించారు. ప్రతి సిబ్బందికీ బయోమెట్రిక్ హాజరు విధానం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. గత నెల రోజులలో పలు ఆస్పత్రుల్లో చేసిన క్షేత్రస్థాయి తనిఖీల్లో ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించానన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది హాజరు ఆన్‌లైన్‌లో నమోదు కావాలని, మూడు రోజుల్లో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డీఎంహెచ్‌వోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏఎన్ఎం పని తీరు, ఫీవర్ సర్వే, ఏఎన్సీ రిజిస్ట్రేషన్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. జ్వరంతో వచ్చే ప్రతీ రోగికి తప్పనిసరిగా డెంగీ నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. ఖమ్మం జనరల్ ఆస్పత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్రస్థాయిలో పీహెచ్‌సీల. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఒక పీహెచ్‌సీలో అత్యధికంగా ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్ర సవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్ష కిట్లు, ఇంకా అవసరమైన కిట్ల వివరాలతో ప్రతిపాదనలు అందించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డిప్యూటేషన్ రద్దుచేసి ఒరిజినల్ పోస్టింగ్ ప్రదేశాలు పని చేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతి బాయి, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగపద్మజ, పాల్గొన్నారు.


సమీక్షకు హాజరైన అధికారులు

సమష్టి కృషితో పర్యావరణ పరిరక్షణ



వనమహోత్సవంలో మొక్కలు నాటుతున్న సింగరేణి చైర్మన్ బలరాం, సింగరేణి అధికారులు



సింగరేణి చైర్మన్ బలరాంకు వరల్డ్ రికార్డును అందజేస్తున్న విశ్వగురుసంస్థ ప్రతినిధులు

మొక్కలు నాటాలి.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని ఇవ్వాలి

వనమహోత్సవంలో సింగరేణి సీఎండీ బలరాం

2019 నుంచి నేటికి 20 వేల మొక్కలు నాటిన సీఎండీ

వరల్డ్ రికార్డును అందజేసిన విశ్వగురు సంస్థ

రుద్రంపూర్ (సింగరేణి), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి చేయాలని సింగరేణి సీఎండీ ఎస్.బలరాం పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందన్నారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం రుద్రంపూర్ ఏరియాలోని సింగరేణి గౌతంఖని ఓపెన్‌కాస్ట్ వద్ద 225 మొక్కలు నాటారు. దీంతో ఆరేళ్లుగా సింగరేణి సంస్థలో పనిచేస్తూ తాను 20 వేల మొక్కలను నాటినట్లు ప్రకటించారు. ప్రకృతికి హద్దులు లేవని, ప్రపంచమంతా ఒకే రకమైన గాలి ఉంటుందన్నారు. మొక్కలు నాటడంపై ప్రాథమిక దశ నుంచే బాధ్యతను తెలుసుకుని మొక్కలు నాటాలన్నారు. విశ్వవ్యాప్తంగా మొక్కలు ఉండటం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుందని తెలిపారు. వివిధ మొక్కల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయన్నారు. సింగరేణి కార్మిక ప్రాంతాలు, మైన్స్, డిపార్టుమెంట్లు, సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో ప్రతీ ఏడాది కోటి మొక్కల చొప్పున యాజమాన్యం మొక్కలను నాటుతోందని తెలిపారు. సింగరేణి సంస్థలో 2019లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున 108 మొక్కలు నాటి వనమహోత్సవ ఉద్యమానికి శ్రీకారం చుట్టానని, నేటికి 20వేల మొక్కలు నాటినట్లు ఆయన వెల్లడించారు. అయితే 20వేల మొక్కలను నాటిన చైర్మన్ బలరాంకు విశ్వగురు సంస్థ వరల్డ్ రికార్డును అందజేస్తూ ఆ సంస్థ అధ్యక్షుడు సత్యవోలు రాంబాబు అవార్డు అందించి సత్కరించారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్(పా) గౌతంపొట్రు, డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్‌వీ సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణాగౌడ్, డివిజన్ అధికారి కోటేశ్వరావు, సీడీఎస్ సుభాని, వాక్‌ఫర్ వాటర్ ప్రతినిధి కరుణాకర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ జీఎం సూర్యనారాయణ రాజు, కార్మిక సంఘం నాయకులు గట్టయ్య, రజాక్, అధికారులు నర్సింహారావు, జీవీ.కోటిరెడ్డి, రమేష్, హరినారాయణ, రాజచంద్రమౌళి, శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టులో సాగు సందడి

ఎన్నెస్పీ నీటి విడుదలతో రైతుల్లో జోష్



ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న పొలం



నాట్లు వేయడానికి సిద్ధం చేసిన నారుమడి

కూసుమంచి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సాగర్ ఆయకట్టులో సాగుసందడి నెలకొంది. ఇప్పటివరకు బోర్లు, బావులతో పాటు, ఆయకట్టులోనూ రైతులు బిజీ అయ్యారు. సాగర్ డ్యామ్ నీటితో కళకళలాడుతుండటంతో ఢోకా లేకుండా పోయింది. సీజన్‌కు 15 రోజుల ముందే తొలిసారి ఆయకట్టుకు నీరు విడుదల చేశారు. ఖమ్మం జిల్లాలో 17 మండలాల పరిధిలో సుమారు 2.54 లక్షల ఎకరాల్లో వరి పంటకు నీరందనుంది. కృష్ణమ్మ కరుణించి కృష్ణా పరివాహక ప్రాంతంలోని ఆల్మట్టి నుంచి నాగార్జునసాగర్ వరకు ప్రాజెక్టులన్నీ పరవళ్లుతొక్కుతున్నాయి. ఈక్రమంలో ఆయకట్టులో సాగుసందడి నెలకొంది. కొందరు రైతులు నీటివసతి ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికే నారుమళ్లు వేసి, నాట్లు వేస్తుండగా, మరికొందరు వరినారు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో డిమాండ్ కారణంగా నారు ధర అమంతం పెరిగిపోయింది. కొందరు స్వల్పకాలిక విత్తనాలను నేరుగా విత్తేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏదిఏమైనా ఆయకట్టులో అన్నదాతల హడావుడి కన్పిస్తుంది.

21 అడుగులకు పాలేరు నీటిమట్టం

పాలేరు జలాశయం నీటిమట్టం 23 అడుగులకు గాను 21 అడుగులకు చేరుకుంది. సాగర్ డ్యామ్ నుంచి పాలేరుకు 3180 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే 2.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పాలేరు పాతకాల్వకు 270 క్యూసెక్కులు, రెండోజోన్ ఆయకట్టుకు 2126 క్యూసెక్కులు భగీరథ ప్రాజెక్టు ద్వారా 135 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

షెడ్యూల్ ఖరారు

సాగర్ ఆయకట్టుకు నీటి విడుదలకై అధికారులు వారబందీ ప్రకారం షెడ్యూల్ ఖరారు చేశారు. వానాకాలం సాగుకు ఆగస్టు 1 నుంచి షెడ్యూల్ ప్రారంభం అవుతుంది. ఈక్రమంలో మొదటి 24 రోజులు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేస్తారు. ఆ తర్వాత ఆన్ అండ్ ఆఫ్ ప్రకారం మొదటి 9 రోజులు నీరు అందిస్తుండగా, ఆరు రోజులు నిలుపు చేయనున్నారు. ఆయకట్టులో నీటివాడకంపై షెడ్యూల్ ఆధారపడి ఉంటుందని అధికారులు తెలిపారు.

‘ఖేలో ఇండియా’ లో భద్రాద్రి క్రీడాకారులకు నాలుగు పతకాలు



పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన డీవైఎస్‌వో పరందామరెడ్డి

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ఖేలో ఇండియా ఉషు ఉమెన్స్ లీగ్స్ పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు నాలుగు పతకాలు సాధించారు. ఇటీవల సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఖేలో ఇండియా ఉషు ఉమెన్స్ లీగ్‌లో భద్రాద్రి జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి నాలుగు పతకాలు సాధించారు. వీటిలో ఒకటి రజత, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి. జి.భావన (45 కేజీలు) రజత పథకం, ఎ.చరత (32 కేజీలు), పాసీ లావణ్య (48కేజీలు), పాసి నందిని (46 కేజీలు) కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను మంగళవారం జిల్లా యువజన క్రీడల అధికారి పరందామరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్, జిల్లా ఉషు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సురేందర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉషు అసోసియేషన్ కార్యదర్శి రఘు, కోశాధికారి భీమ్‌రాజ్, కోచ్‌లు రమేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గర్భిణుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

ఏరియా వైద్యశాలను తనిఖీ చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో

భద్రాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వైద్యులు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వైద్యశాలకు వచ్చే గర్భిణీల విషయంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి కాన్పులు చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను పీవో రాహుల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీల కాన్పుల గది, కంటి ఆపరేషన్ల వార్డు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ గది, రికార్డులను పీవో పరిశీలించారు. అలాగే వైద్యశాలలో సౌకర్యాల గురించి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తుంటారు. అలాగే గర్భిణీల విషయంలో ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుంచి అంబులెన్సు లేదా 108లో తీసుకురావాలని అన్నారు. డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నదీ లేనిది పరిశీలించి తల్లితో పాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయలన్నారు. అంతకు ముందు వైటీసీ ఆవరణలో ఉన్న గిరిజన మహిళ ఆరోగ్య కార్యకర్తల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అక్కడ శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని పీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌వో సైదులు, ఏటీడీవో అశోక్‌కుమార్, ఈఈ హరీష్, డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో చైతన్య, టీఏ శ్రీనివాస్, హెచ్‌ఈఎంఓలు కృష్ణయ్య, లింగానాయక్‌లు పాల్గొన్నారు.



ఏరియా వైద్యశాల సిబ్బందితో మాట్లాడుతున్న పీవో రాహుల్

మలేరియా జ్వరాలపై సమీక్షించిన అదనపు వైద్యాధికారి

ఆదివాసీ గ్రామాల్లో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయంలో మలేరియా నోడల్ అధికారులు, సబ్ యూనిట్ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలేరియా సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని, ప్రతి నెల 7వ తేదీ నుంచి 17 వరకు ప్రతి గ్రామంలో ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది కలిసి మంగళవారం, శుక్రవారం డ్రైడే, ఫ్రైడే పాటించాలని ఏదైనా గ్రామంలో మలేరియా కేసులు వచ్చినట్లు తేలితే వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ చైతన్య, మలేరియా ప్రోగ్రాం అధికారి స్పందన, టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడమియాలిజస్టు ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై సర్వేక్షణ్ గ్రామీణ్ బృందం సర్వే

చంద్రుగొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యం, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వాడకంపై సర్వేక్షన్ గ్రామీణ్ బృందం మంగళవారం మండలంలోని గుర్రంగూడెం గ్రామంలో సర్వే నిర్వహించింది. స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ ఎం.రేవతి ఆధ్వర్యంలో ఈ బృందం సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా.. ఉంటే వాటిని వినియోగిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా గ్రామస్తులకు వాటి వినియోగం, పరిశుభ్రతపై అవగాహన కల్పిడమే కాక, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను, గ్రామ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల ప్రాధ్యాన్యతను స్థానిక ప్రజలకు వివరించారు. ఈ సమయంలో గ్రామస్తులు ఇచ్చిన వివరాలను బృందం సర్వే యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో బి.అశోక్, ఎంపీవో ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు పారిశుధ్యంపై అవగాన కల్పిస్తున్న అధికారులు

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన డీసీపీ

ఖమ్మం క్రైం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న 28 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడింటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) పోర్టల్ ద్వారా ట్రాక్‌చేసి బాధితులకు అడిషనల్ డీసీపీ లాఅండ్ ఆర్డర్ ప్రసాదరావు అప్పగించారు. పోగొట్టుకున్న, చోరికి గురైన మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసిన ఐటీసెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సూచనలతో మంగళవారం కమిషనర్ కార్యాలయంలో బాధితులకు డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. సుమారు రూ.8 లక్షల విలువైన 28 ఫోన్లను ట్రాప్ చేసి నిజమైన యజమానులకు అప్పగించామని ఏడీసీపీ అన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 7121 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు కాగా, 2360 ఫోనన్లు ట్రాక్ చేసి గుర్తించి రికవరీ చేసినట్లు తెలిపారు. సెల్‌ఫోన్ల రికవరీలో కీలకంగా వ్యవహరించిన ఐటీసెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఏడీసీపీ అభినందించారు.

ద్విచక్రవాహనం చోరీ

దుమ్ముగూడెం జూలై 29 (ఆంధ్రజ్యోతి): మండంలోని నరసాపురంకు చెందిన కనుకు పృధ్వీకు చెందిన ద్విచక్రవాహనం మంగళవారం చోరీకి గురైంది. స్థానిక ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి పక్కన వాహనాన్ని నిలిపి పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్లేందుకు వాహనం వద్దకు రాగా కనబడలేదు. దీంతో నరసాపురంలోని ఓ దుకాణం వద్ద సీసీ కెమేరాను పరిశీలించగా, గుర్తు తెలియని వ్యక్తి తన వాహనాన్ని చర్ల వైపు తీసుకెళ్లడం గుర్తించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పండితాపురంలో దొంగల హల్‌చల్

కామేపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. పండితాపురం కొత్తకాలనీలో సోమవారం రాత్రి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మంకీక్యాప్ ధరించి ఓ ఇంట్లోకి ప్రవేశించారు. దీంతో వీధి కుక్కలు అరవడంతో మరో ఇంటి నుంచి మనుషులు రావడం గమనించిన వారు పరారయ్యారు. దీంతో గ్రామస్థులు భయాందోళనకు గురువుతున్నారు.

రహదారి లేక మూడు కిలోమీటర్లు నరకయాతన

మంచంపై మృతదేహాన్ని మోసిన వలస ఆదివాసీలు

కరకగూడెం మండలం అశ్వాపురంపాడులో ఘటన



మంచాన్ని జెడ్డీగా కట్టి మృతదేహాన్ని మోసుకుపోతున్న గ్రామస్థులు

కరకగూడెం, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మారుతున్నా.. పాలకులు మారుతున్నా.. మారుమూల గ్రామాల రహదారులకు మోక్షం కలగడంలేదు. పూర్తి ఏజెన్సీ మండలమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం మండలానికి 20ఏళ్ల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఆదివాసీలు.. మండలంలోని అశ్వాపురంపాడు, నీలాద్రిపేట, అంగారుగూడెం, లిమ్మగూడెం, మాదన్నగూడెం గ్రామాల్లో నివాసముంటున్నారు. కానీ ఆయా గ్రామాలకు రహదారులు లేక వారు అవస్థలు పడతున్నారు. ఈ క్రమంలోనే కరకగూడెం మండలంలోని అశ్వాపురంపాడు గ్రామానికి చెందిన కొవ్వాసి నందమ్మ(65) అనే మహిళ అనారోగ్య సమస్యలను తట్టుకోలేక సోమవారం గడ్డిమందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. ఆమె భద్రాచలం ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని అశ్వాపురంపాడు గ్రామానికి తీసుకొచ్చే క్రమంలో రహదారి మార్గం లేకపోవడంతో ప్రధాన రహదారి నుంచి సుమారు మూడు కిలోమీటర్లు మంచం జెడ్డి కట్టి మోసుకుని వెళ్లారు. ఈ దృశ్యాలు పలువురిని కంటతడి పెట్టించాయి.

ఉద్యోగాల పేరిట టోకరా!

ఒక్కొక్కరి నుంచి రూ.1200 వసూలు

వందల సంఖ్యలో నష్టపోయిన యువకులు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

మణుగూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అమాయకులైన విద్యార్థులను, యువకులను ఉద్యోగం ఆశచూపి మోసం చేశాడు. ఈఘటన మణుగూరులో మంగళవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. రైల్వేలో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి.. నిరుద్యోగులైన యువకులకు ఆశచూపాడు. ఇంకేముంది ఆ మాయగాడి మాటలు నమ్మిన యువకులు రైల్వేశాఖలో ఉద్యోగాలు పర్మినెంట్ కాకపోయినా కాంట్రాక్టు పద్ధతిలో నైనా వస్తే ఉపాధి లభిస్తుందనుకున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పిన ఆ వ్యక్తికి ఒక్కోక్కరు రూ.1200లు చెల్లించారు. అనంతరం అతను ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి విద్యార్థులను, నిరుద్యోగ యువకులను దారుణంగా మోసం చేసి హుడాయించాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంకు చెందిన నరేంద్రకుమార్ పట్నాయక్ మణుగూరు డిగ్రీ కాలేజీలో డిగ్రీ సెకండ్, ఫైనల్ ఇయర్ చదువుకునే పేద విద్యార్థులను టార్గెట్ చేసి కొందరికి ఫోన్లు చేసి పరిచయం చేసుకున్నాడు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు రైల్వేలో ఉద్యోగాలు ఉన్నాయని తెలిపాడు. అనంతరం పలు సమావేశాలను విద్యార్థులతో నిర్వహించాడు. అతను కేవలం విద్యార్థులనే కాకుండా నిరుద్యోగ యువతను కూడా మాటలతో బుట్టలో పడేచాడు. అందరికీ రైల్వేశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో టికెట్ కలెక్టర్ ఉద్యోగాలు పడ్డాయని.. పలు విభాగాల్లో కూడా ఈ శాఖలో ఉపాధి ఉంటుందని చెప్పాడు. అతని మాటలు నమ్మి 35 మంది విద్యార్థులతో పాటు మణుగూరు పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన మరో 75 మంది యువకులు వరకు ఇతని ఉచ్చులో పడినట్లు సమాచారం. కేవలం 15 రోజుల పాటు ఫోన్ సంభాషణలు, రెండు మూడు సమావేశాలు నిర్వహించిన అనంతరం అతడు రిజిస్ట్రేషన్ పేరిట రూ.400లు ఇతరత్రా ఖర్చులు కలిపి రూ.1200 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అతని మాటలు నమ్మిన యువలకులు ఉద్యోగం లభిస్తుందని ఆశపడి ఒక్కొక్కరు రూ.1200 చొప్పున అతనికి ఫోన్ పే ద్వారా చెల్లించారు. ఈ నెల 27న ఆదివారం మణగురు వచ్చి మరో సమావేశాన్ని పెడతానని తెలిపాడు. ఆదివారం అతను రాకపోవడంతో యువకులు సోమవారం అతనికి ఫోన్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో విద్యార్థులు, యువకుల్లో ఆందోళన మొదలైంది. దీంతో వారు మోసపోయామని గ్రహించి బాధితుల్లో కొందరు మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయంపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఏడున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

అశ్వాపురం జూలై 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన అశ్వాపురంలో సోమవారం రాత్రి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ ట్రాలీ ఆటోను ఆపి తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న ఏడున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఘటనపై మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. వివరాలిలా ఉన్నాయి. భద్రాచలంకు చెందిన మాదవరావు అనేవ్యక్తి ట్రాలీ ఆటోలో మణుగూరుకు అక్రమంగా రేషన్‌బియ్యం తరలిస్తుండగా అశ్వాపురంలో పోలీసులు పట్టుకున్నారు. దీనిపై విచారణ జరిపిన సీఐ అశోక్‌రెడ్డి ఆటోను సీజ్‌చేసి పట్టుబడ్డ బియ్యాన్ని స్థానిక జీసీసీ గోడౌన్‌కు తరలించారు. సదరు వ్యక్తిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతి లేని పెట్ షాపులకు నోటీసులు

ఖమ్మం కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ హైకోర్ట్ ఆదేశాల మేరకు, జిల్లా పశువైద్య, పశు సంపద అధికారి సూచనల మేరకు ఖమ్మం నగరంలో అనుమతులు లేని పెట్ షాపులు, డాగ్ బ్రీడింగ్ సెంటర్లకు మంగళవారం అధికారులు నోటీసులను జారీ చేశారు. గత కొద్దిరోజులుగా హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో అనుమతులు లేని పెట్ షాపులు, బ్రీడింగ్ మార్కెటింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో తేలిందని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు పాకబండ పశువైద్యాధికాలు డాక్టర్ కె.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నోటీసులను అందించారు. షాపుల్లోని కుందేళ్లు, తాబేళ్లు, కుక్కలు, పిల్లులు, పక్షులు తదితర పెంపుడు జంతువులకు ఆహారం, శుభ్రమైన నీరు, నివాస వాతావరణం, వైద్య సేవలను పరిశీలించారు. పెట్ షాప్ యజమానులు డాగ్ బ్రీడింగ్ కేంద్రాలను తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని, తెలంగాణ ఆనిమల్ వెల్ఫేర్ బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. జంతువుల ఆరోగ్యానికి సంబంధించిన రికార్డులు, రిజిష్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. సమయానికి టీకాలు వేయించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జేవీవో టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ విద్యార్థిని మృతిపై విచారణ

ఇంటిబాట పట్టిన తోటి విద్యార్థినులు

ఖమ్మం రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ మండలం, గొల్లగూడెం పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని భూక్యా ప్రతిమ (15) అనుమానాస్పద మృతిపై మంగళవారం పోలీసులు విచారణ చేపట్టారు. ప్రతిమ నిజంగా మూర్చతోనే మృతిచెందిందా లేదా అనే విషయంపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. పాఠశాలలోని సీసీ పుటేజీలను పరిశీలించారు. అదేవిధంగా ప్రతిమ క్లాస్‌లోని విద్యార్థులతోనూ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో ఎటువంటి అవాఛంనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పాఠశాల ముందు పోలీసులు ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ బందోబస్తు నిర్వహించారు.

కేసు నమోదు

విద్యార్థిని ప్రతిమ మృతి చెందిన విషయంపై ఆమె తండ్రి రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కూతురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందని ఆమె మృతిపై అనుమానం ఉందని పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఇన్‌స్పెక్టర్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



తల్లిదండ్రులతో కలిసి ఇంటికి వెళ్తున్న విద్యార్థినులు

ఇంటిబాట పట్టిన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

రోజూ తమతో ఆడుతూ పాడుతు కలివిడిగా తిరుగుతూ వక్కసారిగా కండ్ల ముందు నుండి దూరమైన ప్రతిమ మృతితో తోటి విద్యార్థినిలు కన్నీటి పర్యంత మైయ్యారు. తోటి స్నేహితురాలి మృతితో ఆందోళనకు గురైన పాఠశాలలోని విద్యార్థినిలు మంగళవారం తమ తల్లిదండ్రులను పిలిపించుకుని ఇంటికి వెళ్లిపోయారు. సుమారు 100 మంది విద్యార్థినిల వరకు ఇంటికి వెళ్లిపోయారు.



పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ప్రేమ్‌సింగ్



రఘునాథపాలెం, జూలై29(ఆంధ్రజ్యోతి): ప్రగతిశీల యువజన సంఘ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా రఘునాథపాలెం మండలం రాంక్యాతండాకు చెందిన జాటోత్ ప్రేమ్‌సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తేలే రాకేష్ మంగళవారం వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన పీవైఎల్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ప్రేమ్‌సింగ్‌ను ఎంపిక చేశారని చెప్పారు. మారుమూల రాంక్యాతండా నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక కావటంపై సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇష్టారీతిన చెత్త సేకరణపై చర్యలు

- ప్రైవేట్ ఆటోలపై పర్యవేక్షణ పెంచాలి
- మేయర్ పునుకొల్లు నీరజ
- ఏఎంసీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష



పారిశుధ్య అధికారులతో సమీక్షిస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంకార్పొరేషన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఇష్టారీతిగా ప్రైవేట్ ఆటోలు చెత్త సేకరణ చేస్తే చర్యలు తీసుకోవాలని మేయర్ పునుకొల్లు నీరజ ఆదేశించారు. నగరంలో ప్రైవేట్ చెత్త సేకరణ ఆటోలపై అసిస్టెంట్ కమిషనర్ అనిల్, శానిటరి ఇన్‌స్పెక్టర్లతో మంగళవారం తన చాంబర్‌లో మేయర్ సమీక్షించారు. అసిస్టెంట్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షణ జరపాలని ఒక్కోఇంటి నుంచి ఎంత డబ్బులు తీసుకుంటున్నారు వారంలో ఎన్ని రోజులు చెత్త సేకరణ చేస్తున్నారనే అంశాలను పరిశీలించాలని సూచించారు. నిరుపేదలు డబ్బులు ఇవ్వకుంటే వారి నివాసాల నుంచి చెత్త ఎవ్వరు తీసుకెళ్లాలని ప్రశ్నించారు. నగరం పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య విభాగం అధికారులు ఖచ్చితమైన నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. ఏఏ డివిజన్లలో ప్రైవేట్ ఆటోల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని విషయాలపై సమీక్షించారు. నగరంలో మొత్తం 57 ప్రైవేట్ ఆటోల ద్వారా చెత్త సేకరణ అంశాలను పరిశీలించారు. సేకరించిన చెత్తను ఎక్కడ ఏలా డంపింగ్ చేస్తున్నారనే విషయాలను అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. కొన్ని డివిజన్లలో వారానికి ఒక సారి మాత్రమే చెత్త సేకరణ జరుగుతుందని, డబ్బులు ఇచ్చిన వారి నివాసాల నుంచే చెత్త తీసుకెళ్తున్నారని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనలో పలువురు ఫిర్యాదులు చేశారని చెప్పారు. ఆయా అంశాలపై మేయర్ పలు కీలక ఆదేశాలిచ్చారు. ప్రైవేట్ చెత్త సేకరణ సరిగా చేయకుంటే వారి స్థానంలో కేఎంసీ వాహనాలను వినియోగిస్తామని చెప్పారు. అలాగే ఖాళీ స్థలాల్లో అపరిశుభ్రతపై మేయర్ పునుకొల్లు నీరజ సమీక్షించారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

అదనపు కలెక్టర్ శ్రీజ

తిరుమలాయపాలెం, జూలై29 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణలో ఉద్యోగులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. మండలంలోని చంద్రుతండా, సుబ్లేడు పీహెచ్‌సీలను, అలాగే మాదిరిపురంలోని గిరిజన బాలుర పాఠశాల, కళాశాలను సందర్శించారు. చంద్రుతండాలో వైద్యసిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో డెంగీ, మలేరియా వచ్చే అవకాశం ఉందని, వీటిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మాదిరిపురంలో గిరిజన బాలుర పాఠశాల, కళాశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మంచి ఆహారం అందించాలని తెలిపారు. సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ల్యాబ్‌లను ఫార్మసీ మందులను పరిశీలించారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటించాలని కోరారు. ఈకార్యక్రమంలో డీపీవో రాంబాబు, జిల్లా వైద్యాధికారి సుబ్బారావు, ఎంపీడీవో సిలార్‌సాహెబ్, ఎంపీవో సూర్యనారాయణ,వైద్యాధికారి వసుంధర, ప్రిన్సిపాల్ భాస్కరరావు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నాయకుడు శివయ్య

కామేపల్లి, జూలై29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ లోకి కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా నాయకుడు తోటకూరి శివయ్య కాంగ్రెస్ పార్టీ చేరారు. మంగళవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు. సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపుడి రాంబాబు, ఏపూరి మహేందర్, ఫత్యే మహ్మద్ తదితరులు ఉన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీని విజయవంతం చేయాలి

నేలకొండపల్లి, జూలై29(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం సాయంత్రం జరుగనున్న రేషన్‌కార్డుల పంపిణీని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నుపూసల సీతారాములు తెలిపారు. కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వసతిగృహ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు

- డీడీ కస్తాల సత్యనారాయణ



ఖమ్మంసంక్షేమవిభాగం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సాంఘీక సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని, ఇప్పటికే ప్రతి విద్యార్థికి రెండు జతలు దుస్తులు, బూట్లు, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్‌బ్యాగ్‌లు ఇచ్చామని డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. సాంఘీక సంక్షేమశాఖ కమిషనర్ క్షీతిజ, కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు మంగళవారంరాత్రి ఖమ్మంలోని ఎస్సీ కాంప్లెక్స్ వసతిగృహంలో విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. ఎస్సీ ఏ, బీ, ఆనంద నిలయం వసతి గృహాలను తనిఖీలు చేశారు. భోజనాలు, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, వసతి గృహం భోజనాలు మెనూ నిర్వాహణపై విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. విద్యార్థులకు మనోధైర్యం కల్పించేందుకు విద్యార్థులతో కలిసి బస చేయటం జరిగిందన్నారు. విద్యార్థులకు రావాల్సిన అదనపు సౌకర్యాలను ఆగస్టు 15లోపుగా అందిస్తామన్నారు. తెలంగాణ సంక్షేమాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొటపాటి రుక్మారావు, సంక్షేమాధికారి తుప్పతి స్టాలిన్, సిబ్బంది విజయకుమార్, ఎస్ తిరుపతిరావు, వీ రవికుమార్,సేత్‌రామ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మంసంక్షేమవిభాగం, జూలై29(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మరాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతాయని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల అందరికి ఇవ్వటంతో పల్లెల నుంచి పట్టణాలవరకు గుడిసెల స్థానంలో భవనాలు ఏర్పడ్డాయని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. మంగళవారం 55వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాలను పంపిణీ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల వరకు మంజూరు చేస్తోందని, ఏరాష్ట్రంలోను ఇంటినిర్మాణానికి ఇంతగా నిదులు ఇవ్వటం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు శెట్టిరంగారావు, మాజీ కార్పొరేటర్ పొట్ల వీరేందర్, నాయకులు మోతుకూరి శ్రీనివాసరావు, కుశల్లి శ్రీనివాసరావు, బొజ్జ గంగయ్య, మందడపు నాగేశ్వరరావు,పంతంగి రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా నాగ పంచమి



ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాగపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి, నాగ పంచమి. శ్రావణ మాసంలో వచ్చే నాగ పంచమి, కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రెండు నాగేంద్రుడికి ఎంతో ఇష్టమైన పండుగలు.. మంగళవారం నాగపంచమి రావటంతో జిల్లాలోని పలు నాగేంద్ర స్వామి ఆలయాలలో, సుబ్రమణ్య స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నగరంలోని గుంటుమల్లేశ్వస్వామి ఆలయం, శ్రీనివాసనగర్ అయ్యప్ప స్వామి ఆలయంలోని సుబ్రమణ్యేశ్వర స్వామికి, ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కొందరు పుట్టలలో పాలు పోశారు. నాగారాధన చేస్తే సర్పదోషాలు తొలిగిపోతాయని పెద్దలు చెబుతుంటారు. ఆలయాలలో శ్రావణమాసం సందర్భంగా మంగళగౌరీ వ్రతాలు, నోములు నిర్వహించారు.

చేనేత సబ్సిడీలకు ప్రతిపాదనలు పంపాలి

- కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్

న్యూఢిల్లీ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులు, ఏజెన్సీల సబ్సిడీలకు సంబంధించిన ప్రతిపాదనలు రాష్ట్రాలు సకాలంలో పంపాలని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సూచించారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్‌హెచ్‌డీపీ) ద్వారా చేనేత కార్మికులకు సబ్సిడీలను సకాలంలో పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందని ఎంపీ ఆర్ రఘురాం రెడ్డి లోక్‌సభలో మంగళవారం ప్రశ్నించారు. జిల్లాల వారీగా పెండింగ్, ప్రయోజనం పొందిన కార్మికుల వివరాలు తెలపాల్సిందిగా కోరగా, కేంద్ర మంత్రి దానికి సమాధానమిచ్చారు. చేనేత కార్మికులు, అర్హత కలిగిన ఏజెన్సీలకు రెండు విడతలుగా నిధులు విడుదల చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు సకాలంలో అందాల్సి ఉంటుందని చెప్పారు. నిధుల విడుదలకు సంబంధించి.. చేనేత, జౌళి రాష్ట్ర కమిషనర్ లేదా డైరెక్టర్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి ప్రాజెక్టు కమిటీ(ఎస్ఎల్‌పీసీ),డబ్ల్యూఎల్‌సీ ఆధ్వర్యంలో స్థానిక కమిటీ పర్యవేక్షిస్తుందని వివరించారు.

ఖమ్మం జిల్లా.. బీజేపీ అడ్డా కాబోతోంది

5వ పేజీ తరువాయి

నాయకులను స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలో చేరాలని విజ్ఞప్తిచేశారు. దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం, రైతుల కోసం కలిసి పనిచేద్దామని, దేశాన్ని , సమాజాన్ని రక్షించేది బీజేపీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ బీసీలకు కాదు ముస్లిం రిజర్వేషన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2024లో రూ.లక్షా94వేల కోట్లు ఎరువులపై సబ్సిడీపై కేంద్రం ఇచ్చిందని, యూరియా అసలు ధర రూ.1990 ఉంటే రూ.1423 బస్తాకు సబ్సిడీ ఇచ్చిందన్నారు. డీఏపీ బస్తా రూ.2440 ఉంటే రూ.1090 సబ్సిడీ ఇస్తోందన్నారు. ఎరువులు పంపిణీపై నాకు అవగాహన లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంటున్నారని, దమ్ముంటే ఎరువులపై చర్చకు రావాలని, ఎవరిది తప్పయితే వారు రాజీనామా చేద్దామని సవాల్ విసిరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని, బీజేపీని జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, మునిసిపల్ ఎన్నికలలో గెలిపించి ఖిల్లాలో కమల పతాకాన్ని రెపరెపలాడించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ్‌ప్రతాప్, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ నేతలు తాండ్ర వినోదరావు, దేవకి వాసుదేవరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నున్నా రవి, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, అల్లిక అంజయ్య, గంటేల విద్యాసాగర్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్

తిరుమలాయపాలెం, జూలై29(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుచేసి అధిక దిగుడులు సాధంచాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంవీ మధుసూదన్ తెలిపారు. మంగళవారం మండలంలోని పిండిప్రోలు, తిరుమలాయపాలెం, రాజారం, తదితర గ్రామాల్లో ఆయిల్‌పామ్ పంటలను పరిశీలించారు. రైతులు మిర్చి, పత్తిసాగుచేసి తీవ్రంగా నష్టపోతున్నారని, ఆయిల్‌పామ్‌సాగుతో మంచి లాభాలు పొందవచ్చన్నారు. పిండిప్రోలుకు చెందిన రావూరి హరిత, రాజు ఆయిల్‌పామ్ తోటలను సందర్శించారు. ప్రభుత్వం పామాయిల్‌సాగు రైతులకు సబ్సిడీ ఇస్తుందని, ఒకసారి నాటితే 30 ఏళ్లవరకు ఆదాయం వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యాన అధికారి అపర్ణ, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణరావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



దూదేకుల సంఘం నగర అధ్యక్షుడిగా అన్వర్‌పాషా



ఖమ్మంచర్చికాంపౌండ్,జూలై29(ఆంధ్రజ్యోతి):దూదేకుల సంఘం నగర అధ్యక్షుడుగా పట్టణానికి చెందిన షేక్ అన్వర్‌పాషాను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో జరిగిన సమవేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడేసాహెబ్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతానికి కృ షి చేయాలన్నారు. సంఘం బలోపేతానికి నియోజకవర్గ కమిటీలు వేయానలి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ సలీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్‌కలాలం, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్‌పాషా, షేక్ మీరాసాహెబ్, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన రూరల్ సబ్ రిజిస్ట్రార్



బాధ్యతలు చేపట్టిన యామిని

ఖమ్మంరూరల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్‌గా యామిని మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జీగా ఉన్న కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ భూపాల్ నుంచి ఆమె బాధ్యతలు చేపట్టారు.యామిని గతంలో వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వర్తించారు. అక్కడి నుంచి రూరల్‌కు బదిలీపైవచ్చారు. కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నివాసాలకు వెళ్లి పంపిణీ చేసిన కార్పొరేటర్లు



చెక్కులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు రావూరి కరుణ, పాలేపు విజయ, కన్నం వైష్ణవిప్రసన్న

ఖమ్మంకార్పొరేషన్, జూలై29 (ఆంధ్రజ్యోతి): నగరంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పండుగ వాతావరణం నెలకొంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణలక్ష్మీ చెక్కులు, షాది ముబారక్ చెక్కులను మంగళవారం డివిజన్లు వారీగా స్థానిక కార్పొరేటర్లు వారి నివాసాలకు వెళ్లి పంపిణీ చేశారు. ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. 15వ డివిజన్‌లో కార్పొరేటర్ రావూరి కరుణ, వీవీపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు. 44వ డివిజన్‌లో కార్పొరేటర్ పాలేపు విజయ, కాంగ్రెస్ నాయకులు పాలేపు వెంకటరమణ మైనార్టీ, కాంగ్రెస్ నాయకులు వెళ్లి పంపిణీ చేశారు. 46వ డివిజన్‌లోను కార్పొరేటర్ కన్నం వైష్ణవి కాంగ్రెస్ నాయకుడు ప్రసన్నకృష్ణ అందించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.

భీమేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

నేలకొండపల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లిలోని భీమేశ్వరస్వామి అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. చైర్మన్‌గా అయితనబోయిన శ్రీనివాస్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపుకార్యాలయం ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ ఛైర్మన్ వెన్నుపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు ఈవో రాము, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో జిల్లాకు ప్రత్యేక స్థానం

- బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు రామచంద్రరావు
- నాయకన్‌గూడెం వద్ద ఘనస్వాగతం



కూసుమంచిలో రామచంద్రరావుకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

కూసుమంచి, జూన్ 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజకీయాల్లో జిల్లాకు ప్రత్యేకస్థానం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తెలిపారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మంజిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు జిల్లా పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. కూసుమంచిలోని కాకతీయుల శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లాలో ముగ్గురు మంత్రులతో ప్రత్యేకస్థానం ఉందన్నారు. దీంతో తాము కూడా జిల్లా నుంచి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారని, వారి వేధింపులతోనే యువ నాయకుడు సాయి గణేష్ చనిపోయాడని తెలిపారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసి గెలుస్తుందన్నారు. తనకు కూసుమంచి మండలంతో అనుబంధం ఉందని, బాల్యంలో తమ బంధువుల ఇంటికి వచ్చేవాడినంటూ గుర్తుచేసుకున్నారు. ఆయన వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావు, పాలేరు ఇన్‌చార్జ్ నున్నా రవికుమార్, నాయకులు మల్లారెడ్డి, గుండా ఉపేందర్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ర్యాలీ

ఖమ్మంబైపాస్‌రోడ్: ఖమ్మం పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు మంగళవారం ఘనస్వాగతం పలికారు. ఖమ్మం కాల్వొడ్డుకు ఆయన చేరుకున్న అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, తాండ్ర వినోదరావు, దేవకి వాసుదేవరావు, సన్నే ఉదయ్‌ప్రతాప్‌లు భారీ గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సుమారు 200బైకులతో ర్యాలీ నిర్వహించారు. వైరారోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మహిళ కార్యకర్తలు, నాయకులు బోనాలతో బతకమ్మలతో డప్పులతో స్వాగతం పలికారు.

మోదీ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఖమ్మంబైపాస్‌రోడ్, జూలై 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు తెలిపారు. నగరంలోని సూర్యతేజ ఫంక్షన్ హాల్‌లో మేధావులతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనేక నిధులు మంజూరు చేసిందని, వీటన్నింటిని జిల్లా ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి అధికారంలోకి వచ్చేందుకు కూడా మేధావులంతా కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవకి వాసుదేవరావు, సన్నె ఉదయ్‌ప్రతాప్, జి.వెంకటేశ్వర్లు, లాయర్ వెంకటగుప్తా మేధావులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ సీఈవో నాగపద్మజ

కామేపల్లి, జూలై29(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఈఓ నాగపద్మజ సూచించారు. మంగళవారం ముచ్చర్ల, జాస్తిపల్లి ఆరోగ్య ఉపకేంద్రాలను పరిశీలించారు. సీజనల్ డిసిజెస్ వాటర్ బార్న్, కీటక జనత వ్యాధులకు అందిస్తున్న సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతీరోజు ఉదయం6 గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 6గంటల వరకు సర్వే చేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజ లను అప్రమత్తం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ నరేంద్ర, సూపరింటెండెంట్ నరేందర్, ఏఎన్ఎంలు రమాదేవి,అరుణ,హేమలత,మీనాపాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న నాగపద్మజ

వల్లాపురంలో స్వచ్ఛ-శుభ్రత

వైరా, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం స్వచ్ఛ-శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బందితో కలిసి అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ-పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. వల్లాపురంలోని రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. విద్యార్థినులు సాధన, ఎం.హారిక, జి.గేయమాధురి, పి.స్వాతి, కె.అనూష, ఎస్.రోహిత, గ్రామస్థులు తుమ్మల సత్యనారాయణ, రాణాప్రతాప్, వేమూరి పుల్లారావు, నల్లమోతు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వలరాజు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా.. బీజేపీ

అడ్డా కాబోతోంది


నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

(5వ పేజీ తరువాయి)

నాయకులను స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలో చేరాలని విజ్ఞప్తిచేశారు. దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం, రైతుల కోసం కలిసి పనిచేద్దామని, దేశాన్ని , సమాజాన్ని రక్షించేది బీజేపీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ బీసీలకు కాదు ముస్లిం రిజర్వేషన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2024లో రూ.లక్షా94వేల కోట్లు ఎరువులపై సబ్సిడీపై కేంద్రం ఇచ్చిందని, యూరియా అసలు ధర రూ.1990 ఉంటే రూ.1423 బస్తాకు సబ్సిడీ ఇచ్చిందన్నారు. డీఏపీ బస్తా రూ.2440 ఉంటే రూ.1090 సబ్సిడీ ఇస్తోందన్నారు. ఎరువులు పంపిణీపై నాకు అవగాహన లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంటున్నారని, దమ్ముంటే ఎరువులపై చర్చకు రావాలని, ఎవరిది తప్పయితే వారు రాజీనామా చేద్దామని సవాల్ విసిరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని, బీజేపీని జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, మునిసిపల్ ఎన్నికలలో గెలిపించి ఖమ్మం ఖిల్లాలో కమల పతాకాన్ని రెపరెపలాడించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ్‌ప్రతాప్, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ నేతలు తాండ్ర వినోదరావు, దేవకి వాసుదేవరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నున్నా రవి, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, అల్లిక అంజయ్య, గంటేల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

ముదిగొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ, మేడేపల్లి సొసైటీలతోపాటు ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారిణి సరిత తెలిపారు. మండలానికి ఇప్పటివరకు 612మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా 102మెట్రిక్ టన్నుల యూరియా ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందకుండా యూరియా అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

సౌకర్యాల వినియోగంతో చదువులో రాణించాలి: డీఈవో

కొణిజర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో బాగా రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ ఆకాంక్షించారు. మండల పరిధిలోని సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు రాత పుస్తకాలు, డ్రాయింగ్ బుక్స్, కాపీరైటింగ్ పుస్తకాలు అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారి అబ్రహం, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సుజాత, రాంమ్మోహన్, అజిత, లక్ష్మీనారాయణ, రజని, మహేష్, అమ్మఆదర్శ పాఠశాలల చైర్మన్ జహేద పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు: నంబూరి

సత్తుపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఓపెన్ కాస్టలలో ఉద్యోగాలు స్థానికులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కార్యదర్శి నంబూరి రామలింగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మంలో పర్యటించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కలిసిన నంబూరి ఘనంగా సన్మానించారు. ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలకు కాకుండా వారి కార్యకర్తలకే ఇస్తున్నార నంబూరి అన్నారు. అదేవిధంగా సింగరేణికి తలమానికంగా ఉన్న సత్తుపల్లికి ప్యాసింజర్ రైలును ఏర్పాటు చేసేలా అధిష్ఠానానికి తెలపాలని రాంచంద్రరావును కోరారు. నాయకులు నాయుడు రాఘవరావు, సుదర్శన్‌మిశ్రా, పాలకొల్లు శ్రీనివాస్, పడిగల మధుసూదన్‌రావు, సాలి శివకృష్ణ, బానోత్ విజయ్, గోళ్ల ప్రభాకరరెడ్డి, పాల్గొన్నారు.

అతిసారంపై అప్రమత్తంగా ఉండాలి

ఎర్రుపాలెం, జూలై29 (ఆంధ్రజ్యోతి): అతిసార వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జమలాపురం అయుష్మాన్ ఆరోగ్య మిషన్ వైద్యురాలు చెరుకుమల్లి కుమారి అన్నారు. ప్రపంచ ఓఆర్ఎస్ దినోత్సవం సందర్భంగా గ్రామంలో తిరుగుతూ అవగాహన కల్పించారు. వర్షాకాలం కావడంతో సాధారణంగా తాగునీరుతోపాటు ఇంటిలో వంటపనికి వాడే నీరు కూడా కలుషితమవుతుందని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. పిల్లలకు అతిసారం రాకుండా ముందు జాగ్రత్తగా జింక్ మాత్రలు, సిరప్‌లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రతి ఇంటికి అందిస్తున్నామని, వాడే విధానంపై సిబ్బందితో అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. ఏఎన్ఎం అరుణ , ఆశాకార్యకర్తలు నాగమణి, సునిత పాల్గొన్నారు.

పేద విద్యార్థికి రూ.20వేల ఆర్థికసాయం

వైరా, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వైరాలో నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థికి ఆ సంఘం ఆధ్వర్యంలో రూ20వేల ఆర్థిక సహాయాన్ని సంఘం రాష్ట్ర నాయకుడు వనమా విశ్వేశ్వరరావు మంగళవారం అందజేశారు. కొణతాలపల్లి రేయాన్స్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన బర్త్‌డే వేడుకల్లో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్‌కుమార్, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, కొప్పురావూరి వెంకటేశ్వరరావు, నూకల ప్రసాదరావు, శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, వనమా చిన్ని, కొణతాలపల్లి వెంకటసుబ్బారావు, కోటేశ్వరి, వెంకట దినేష్, రాయల సతీష్ పాల్గొన్నారు.

సేవ కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ముందంజ

వైరా, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వైరా లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్‌ల నూతన కార్యవర్గాల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఈ క్లబ్‌ల లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. లయన్స్‌క్లబ్‌లో నాయకత్వ పటిమను పెంచుకుని తద్వారా సమాజాభివృద్ధి కోసం విస్తృతంగా సేవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటివరకు లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్‌లు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

దశాబ్దం గడిచినా దారినపడని స్టేడియం

మధిర, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మధిర ప్రజల చిరకాల స్వప్నం అయిన స్టేడియం నిర్మాణం మంజూరై దశాబ్దం గడిచిన పనులు మాత్రం ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. రాష్ట్ర విభజనకు ముందు నాటి డిప్యూటీ స్పీకర్ హోదాలో స్థానిక శాసన సభ్యుడు మల్లు భట్టి విక్రమార్క మధిర డిగ్రీ కళాశాలకు చెందిన రెండెకరాల స్థలంలో మినీ స్టేడియం నిర్మాణానికి 2.10 కోట్లు మంజూరు చేయించి 2014 ఫిబ్రవరి 28న శంకుస్థాపన చేసి పనులు కూడ ప్రారంభించారు. ఆ తరువాత రాష్ట్ర విభజన జరగడం ఎన్నికలు రావడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో స్టేడియం నిర్మాణాన్ని పక్కన పెట్టారు. దీనికితోడు స్టేడియం కోసం కేటాయించిన రెండెకరాల స్థలంతోపాటు మరో మూడు ఎకరాలు కలిపి మొత్తం ఐదెకరాలను వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించి స్టేడియం కోసం నిర్మించిన గదులను కూడ వంద పడకల ఆసుపత్రికి కేటాయించింది. రాష్ట్రం ఏర్పడ్డాక కూడ శాసనసభ్యుడిగా గెలిచిన భట్టి అనేక సార్లు స్టేడియం పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదు. రాష్ట్రంలో రెండో సారి బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత 2022లో నిర్మాణం అంచనాలను 2.10 కోట్ల నుంచి 2.65 కోట్లకు పెంచి స్టేడియం కోసం ఆసుపత్రికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల


స్టేడియంలో పశువులు మేస్తున్న దృశ్యం



శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలు

మధ్యన ఉన్న రెండున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించి పనులు ప్రారంభించారు. ఈ పనులు కూడా నత్త నడకన సాగాయి సరిగ్గా ఎన్నికల కోడు మరో నాలుగు రోజుల్లో వస్తుంది అనుకున్న తరుణంలో అప్పటి ప్రభుత్వం కేవలం ఒక పూట ముందు ప్రజాప్రతినిదులకు ప్రారంభోత్సవ సమాచారం ఇచ్చింది. నాటి సీఎల్పీ లీడర్‌గా ఉన్న స్థానిక శాసనసభ్యుడికి కూడ పూట ముందు సమాచారం ఇవ్వడంతో ఆయన పనులు పూర్తి అయ్యాయా అని అధికారులను అడగగా ఇంక కొన్ని పనులు పూర్తి కావలసి ఉందని తెలపగా పూర్తయ్యాకనే ప్రారంభానికి ముహూర్తం పెట్టండి అప్పటి వరకు ప్రారంభించ వద్దని అధికారులకు తెలిపారు. అయినా అధికారులు హడావుడిగా కేవలం ఇండోర్ స్టేడియం పనులు మాత్రమే పూర్తవ్వగా 2023 అక్టోబరు 7న ప్రారంబోత్సవం చేశారు, ప్రారంబోత్సవానికి నాటి జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రావలసి ఉండగా ఆయన రాకపోవడంతో జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభం అయ్యాక ఎన్నికలు రావడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయ్యాక పనులు ప్రారంభ కాగా అంచనా వ్యయం పరిగింది. దీంతో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపేశాడు. ఇండోర్ స్టేడియంలో కబడ్డీ, వాలీ


పూర్తయిన ఇండోర్ స్టేడియం

బాల్ కోర్టులను క్రీడాకారులు ఉపయోగించుకుంటుండగా అవట్ డోర్‌లో అథ్లెటిక్ ట్రాక్, వాలీబాల్, ఫుట్‌బాల్ కోర్టులు పనులు పూర్తి కాలేదు దీనికి తోడు స్థానిక శాసనసభ్యుడు ఉప ముఖ్యమంత్రి కావడంతో ఆయన అప్పుడప్పుడు మధిర పర్యటనకు హెలీకాప్టర్‌లో వస్తుండడంతో ఆర్అండ్‌బి అధికారులు అథ్లెటిక్ ట్రాక్ మధ్యలో ఎత్తుగా హెలీ పాడ్ నిర్మించారు. అథ్లెటిక్ ట్రాక్‌తోపాటు, ఫుట్‌బాల్ స్టేడియం కోసం కేటాయించిన స్థలంలో వర్షం కురిసినప్పుడు నీళ్లు నిలుస్తున్నాయి, కాంపౌండ్‌వాల్ కూడా లేకపోవడంతో గడ్డిని మేపుకునేందుకు పశువులు కాపర్లు, గొర్రెల కాపర్లు వస్తున్నారు.

నిధులు వస్తే పనులు ప్రారంభిస్తాం..

సునీల్ రెడ్డి, జిల్లా క్రీడాధికారి.

అవుట్ డోర్‌లో పనులు మిగిలిపోయాయి, కాంపౌండ్ వాల్, లైట్లు, వాలీబాల్ కోర్టు, క్రికెట్ నెట్లు ఏర్పాటు కోసం జిల్లా అధికారులకు లెటర్ రాశాం. ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కబడ్డీ, షెటిల్ కోర్టులు, క్యారమ్స్ అడుకునేందుకు, డ్రస్సులు మార్చుకునేందుకు గదులు కూడా ఉన్నాయి, కబడ్డీ, షటిల్‌కు ఖోచ్‌లను నియమించాం. వసతులను క్రీడా కారులు పెద్ద సంఖ్యలో వినియోగించు కోవాలి.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, భద్రాచలం నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల కమిటీల నియామకాలపై చర్చించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ కార్యక్రమాల గురించి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నటరాజన్‌ను కలిసిన కట్ల

వైరా, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బిమహేష్‌కుమార్ గౌడ్‌ను వైరాకు చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంగళవారం ఉమ్మడి పది జిల్లాల కాంగ్రెస్ వ్యవహారాలపై సమీక్ష సమావేశాలు జరిగాయి. ఈ సమావేశం అనంతరం ప్రత్యేకంగా నటరాజన్, మహేష్‌కుమార్‌గౌడ్‌లను నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ అయిన కట్ల రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం: మల్లు నందిని

మధిర రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉందని అమ్మఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని పేర్కొన్నారు. మంగళవారం మధిర మండలం నక్కలగరుబు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, బండారు నర్సింహారావు, కర్నాటి రామారావు, అయిలూరి సత్యనారాయణరెడ్డి, సంపసాల రామకృష్ణ, అద్దంకి రవి, శ్రీనివాసరెడ్డి, దేవిశెట్టి గోపాలరావు, రామయ్య పాల్గొన్నారు.

చింతకాని, జూలై 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లతో ఇల్లు లేని ప్రతి పేదోడి కళ సాకారం అవుతుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగులవంచ, సీతంపేట, చిన్నమండవ గ్రామాల్లో ఆమె పర్యటించారు. నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చిన్నమండవ


నక్కలగరుబులో ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న మల్లు నందిని

గ్రామంలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు. నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన గోపి, మడపల్లి భాస్కర్, బండెల నాగార్జున, కంచుమర్తి రామకృష్ణ, కంభం వీరభద్రం, ఎల్లంపల్లి సతీష్, ఆలస్యం శంకర్, వెచ్చ మంగపతి, ముత్తినేని వెంకటేశ్వరరావు, ఎల్లంపల్లి చిన్నఅప్పారావు, అవినాష్, నెల్లూరి రమేష్ పాల్గొన్నారు.

గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు

వైరా, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వైరాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన 20సీట్లకు ఈనెల 31వతేదీన స్పాట్ అడ్మిషన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సమత తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో ఈ అవకాశం కల్పిస్తామని తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


ప్రిన్సిపాల్ విజయకుమారి

కల్లూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) కల్లూరులోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం గురువారం స్పాట్‌అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.కనకదుర్గ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంఈసీ, సీఈసీ గ్రూపులలో మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని వివరించారు. 2025 సంత్సరంలో మొదటి సారి పదవతరగతి ఉత్తీర్ణత కలిగి తగిన అధార పత్రాలతో గురువారం ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు స్పాట్ అడ్మిషన్‌తోపాటుగా 2 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ కనకదుర్గ తన ప్రకటనలో పేర్కొన్నారు.

పెనుబల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల అడవిమల్లెలో 2025-26సంవత్సరానికిగానూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపల్ విజయకుమారి తెలిపారు. స్పాట్ అడ్మిషన్‌కు హాజరయ్యే విద్యార్థులు పదోతరగతి మెమో, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఐదు ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.

లిఫ్టుల మరమ్మతులకు నిధులివ్వాలి

» ఎత్తిపోతల పథకాలను పరిశీలించిన సీపీఎం నాయకులు

మధిర రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రభుత్వం నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని, లిఫ్టులకు మరమ్మతులు చేపట్టి ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతుల పంటపొలాలకు నీరందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మధిర మండలం తొర్లపాడు గ్రామంలో మరమ్మతులకు నోచుకోని ఎత్తిపోతల పథకాన్ని సీపీఎం నాయకుల బృందం సందర్శించింది. అనంతరం ఆయకట్టు పొలాల వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధిర మండలంలోని తొర్లపాడు, ఖమ్మంపాడు, దెందుకూరు, రొంపిమళ్ల గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు మూలన పడ్డాయని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. చెంతనే వైరా, కట్టలేరు ఉన్నా పథకాలకు మరమ్మతులు చేయకపోవడంతో రైతుల పంటపొలాలకు నీరందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వరి పండాల్సిన భూముల్లో సాగునీటి అవకాశం లేక రైతులు సుబాబుల్, జామాయిల్ వంటి పంటలు వేసుకుంటున్నారన్నారు. లిఫ్టుల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు, ప్రభాకర్, మందా సైదులు, రాంనర్సయ్యశంకర్‌రావ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

» వైద్యాధికారి అరుణాదేవి

ముదిగొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ అరుణాదేవి సూచించారు. డ్రైడే సందర్భంగా మండలంలోని చిరుమర్రి, మాధాపురం గ్రామాల్లో మంగళవారం వైద్యశిబిరాలను నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎంపీవో వాల్మీకి కిషోర్, ల్యాబ్ టెక్నీషియన్ రామారావు, సూపర్‌వైజర్లు లత, పద్మావతి, రాణి పాల్గొన్నారు.

విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

» ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాసాచారి

ముదిగొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సూచించారు. ముదిగొండ, పమ్మి, వల్లభి విద్యుత్ సబ్‌స్టేషన్లలో సిబ్బందితో మంగళవారం రివ్యూ నిర్వహించారు. విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏడీఈ రామకృష్ణ, ఏఈలు శ్రీనివాస్, నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

బోనకల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో విద్యుత్ సమ్యలను అదిగమించేందుకు గానూ విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండలంలోని రావినూతల గ్రామంలో మంగళవారం విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను విద్యుత్‌శాఖ డీఈ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. మండలంలో అన్ని గ్రామాల్లో అవసరమైన చోట అదనంగా 230 విద్యుత్ స్తంభాలను వేసేందుకు పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. నెలకొన్న విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినందుకు గానూ మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రవి, శ్రీను, జాని, నానిలు డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్య వ్యవస్థ

» పంచాయతీ ఎన్నికల్లో ప్రాబల్యం ఉన్న చోట సీపీఎం పోటీ

» తమ్మినేని వీరభద్రం



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

కొణిజర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి): బీజేపీ విధానాలతో దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, ప్రజలను కూడా రాజకీయ హితులను చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని సీపీఎం కేంద్రకమిటి సభ్యుడు తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మంగళవారం కొణిజర్లలో శ్రీరామ కళ్యాణ మండపంలో దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగిన వైరా డివిజన్‌స్థాయి సమావేశంలో తమ్మినేని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మతతత్వ బీజేపీ దేశంలో హిందువులు, ముస్లింలా మధ్య ద్వేషాన్ని పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఓటమిభయం పట్టుకొని ఓటర్ల సవరణ పేరుతో 60 లక్షల ఓట్లు తొలగించిందని ఆరోపించారు. దేశంలో ఎక్కడైన ఎన్నికలు జరిగితే ఓట్లు పెరగటం సహజం అని, బీహార్‌లో మాత్రం లక్షల్లో ఓట్లు ఎలా తగ్గుతాయని ప్రశ్నించారు. సుప్రింకోర్టు తీర్పును కూడ బీజేపీ గౌరవించడంలేదన్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడొచ్చిన అవకాశం ఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని స్పష్టం చేస్తున్నట్లు ప్రకటించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ ప్రస్తుతం అంతర్గత గొడవల్లో ఉన్నాయని వారి వల్ల ప్రజలు నమసిపోతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలు తమ కర్తవ్యాన్ని మరవొద్దని, ప్రజలతో ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడుతూ పార్టీ బలాన్ని పెంచాలని తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, తాళ్ళపల్లి కృష్ణ, కృష్ణయ్య, సుధాకర్, మచ్చా మణి, నాగేశ్వరరావు, వైరా, కొణిజర్ల, ఏన్కూర్, కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శులు బాణాల శ్రీనివాసరావు, కుటుంబరావు, చింత నిప్పు చలపతి, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

సీజనల్ వాధులపై అప్రమత్తంగా ఉండాలి

» డీఎండ్‌హెచ్‌వో కళావతిబాయి

బోనకల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు దరి చేరకుండా ప్రజలను చైతన్య పరచాలని, ఆరోగ్యాభివృద్ధి కోసం మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి బి.కళావతిబాయి ఆదేశించారు. బోనకల్ పీహెచ్‌సీని మంగళవారం ఆమె సందర్శించారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఓపీ సేవలతోపాటు జ్వరాల సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి స్రవంతి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు భూక్యా సైదా నాయక్, గుగులోతు రమేష్, కార్యదర్శి కోలా రాజేశ్వరి పాల్గొన్నారు.

చింతకాని, జూలై 29 (ఆంధ్రజ్యోతి): జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో కళావతి బాయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నేరడ సబ్ సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా తనఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి అల్తాఫ్, డా వేణు మాధవ్, సీహెచ్‌వో రవీందర్, సూపర్‌వైజర్ కృష్ణారావు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనకల్ చెరువు వేలంపాట రూ. 1.80 లక్షలు

బోనకల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం చెరువు వేలంపాటను నిర్వహించారు. గతంలో వేలం పాట నిర్వహించినా, నిబంధనలు పాటించనందున మరోసారి వేలం పాటను నిర్వహించారు. గ్రామానికి చెందిన మేడా నర్సింహా రూ. 1.80 లక్షలకు అత్యధికంగా పాడి వేలంలో చెరువును దక్కించుకున్నారు. వేలం పాట ప్రారంభంలో చెరువు పాట అంశం రసాబాసగా మారింది. ఆ తరువాత అధికారులు అందరిని సమన్వయ పరిచి వేలం పాట ప్రక్రియను పూర్తి చేశారు.

దివ్యాంగులకు ఆటవస్తువుల అందజేత

ముదిగొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ముదిగొండలోని రాఘవాపురం ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌లో మంగళవారం దివ్యాంగులకు ఆటవస్తువులను తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ అందజేశారు. దివ్యాంగులైన విద్యార్థులు ఆటలు ఆడుకొనేందుకు తహసీల్దార్ వారికి ఇష్టమైన ఆట బొమ్మలను అందజేయడంతో వారు ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రసన్నకుమార్, కల్యాణి, సిబ్బంది నాగూల్‌మీరా, కర్ణా పాల్గొన్నారు.